# ఆడుదాం చేద్దాం నేర్చుకొందాం



మూడవ తరగతి



# భారత సంవిధానము

## పార్ట్ – IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్తత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టి కృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరం కృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ ఆరు నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

ప్రభుత్వ తీర్మానం క్రమ సంఖ్య : అభ్యాస్-2116/(ప్ర.క్ర.43/16) ఎస్‌డి-4 తేదీ 25.4.2016 ప్రకారం స్థాపించబడిన సమన్వయ సమితి యొక్క తేదీ 30.01.2020 రోజు సమావేశంలో ఈ పాఠ్య పుస్తకమును 2020-21 విద్యాసంవత్సరం నుంచి నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.

# ఆడుదాం చేద్దాం నేర్చుకొందాం



## (ఆరోగ్యం మరియు శారీరక శిక్షణ, కార్యానుభవం మరియు కళాశిక్షణ)

## మూడవ తరగతి

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411 004.

ZA93DM

మీ స్మార్ట్‌ఫోన్‌తో DIKSHA APP నుపయోగించి పాఠ్యపుస్తకం మొదటి పుటలోని QR CODE ను స్కాన్ చేసిన డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు ప్రతి పాఠంలోని QR CODE ను స్కాన్ చేసిన ఆ పాఠానికి సంబంధించిన అధ్యయన-అధ్యాపనలకు ఉపయుక్తమగు దృశ్య-శ్రవణ సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ప్రచురణ : 2020
పునర్ముద్రణ : 2022

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004.
ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థవి. ఈ పుస్తకము నందలి ఏ భాగమును సంచాలకులు, మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ వారి లిఖిత అనుమతి లేకుండా ఉటంకించటం చేయరాదు.

'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం'
విషయ సమితి

1. శ్రీ జి. ఆర్. పట్వర్ధన్, (అధ్యక్షులు)
2. ప్రా. సరోజ్ దేశ్ముఖ్
3. శ్రీ ప్రకాశ్ పార్థే
4. శ్రీ సునిల్ దేశాయి
5. శ్రీ ముకుల్ దేశ్పాండే
6. శ్రీ సంతోష్ థళే
7. శ్రీమతి రశ్మీ రాజ్పూర్కర్
8. శ్రీ విద్యాధర్ మాత్రే
9. శ్రీ నాగ్సేన్ భాలేరావ్
10. శ్రీమతి వందన ఫడ్తరే
11. శ్రీ జ్ఞానేశ్వర్ గాడగే
12. డా. అజయ్కుమార్ లోళగే, (సభ్య-కార్యదర్శి)

'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం' అధ్యయన బృందం

1. డా. విశ్వాస్ యెవలే
2. శ్రీ నీలేశ్ ఝూడే
3. శ్రీమతి ఉజ్వల నాందఖిలే
4. శ్రీ శంకర్ శహాణే
5. శ్రీ అశ్విన్ కినార్కర్
6. శ్రీ అరవింద మోఢవే
7. శ్రీ అమోల్ బోధే
8. శ్రీ ప్రకాశ్ నేట్కే
9. శ్రీ హిరామణ్ పాటిల్
10. శ్రీ ప్రవీణ్ మాళీ
11. శ్రీమతి నితాలీ హారగుడే
12. శ్రీమతి కిశోరీ తాంబోళీ
13. శ్రీమతి ఆసావరీ ఖాన్ఝోడే
14. శ్రీమతి ప్రాజక్తా ధవళే
15. శ్రీ జ్ఞాని కులకర్ణీ
16. శ్రీమతి సుజాత పండిత్
17. శ్రీ అశోక్ పాటిల్
18. శ్రీ సోమేశ్వర్ మల్లికార్జున్
19. శ్రీ అశ్ఫాక్ ఖాన్ మన్సురీ

ముఖ చిత్రం
శ్రీ సునిల్ దేశాయి
శ్రీ రమేశ్ మాళగే

చిత్రాలు, అలంకరణ
శ్రీ శ్రీమంత్ హోనరావ్
శ్రీ రాహుల్ పగారే
శ్రీ ప్రశాంత్ త్రిభువన్
శ్రీమతి. ప్రాజక్తా భిలవడే

సంయోజకులు : డా. అజయ్కుమార్ లోళగే
విశేషాధికారి కార్యానుభవం,
ప్ర. విశేషాధికారి కళలు మరియు
ప్ర. విశేషాధికారి ఆరోగ్యం మరియు శారీరక శిక్షణ
పాఠ్యపుస్తక సంస్థ, పుణె

అనువాదకులు : శ్రీ శంకరయ్య బాలయ్య బొడ్డు
సమీక్షకులు : శ్రీ విజయభాస్కరరెడ్డి భూమనపల్లి
అనువాద సంయోజకులు : డా. శ్రీమతి తులసీ భారత్ భూషణ్
విశేషాధికారిణి, తెలుగు
పాఠ్యపుస్తక సంస్థ, పుణె

అక్షర కూర్పు : విజయ్ ఆర్ట్ ప్రింటర్స్, పుణె
నిర్మితి : శ్రీ సచ్చిదానంద ఆఫళే, ముఖ్య నిర్మితి అధికారి
శ్రీ ప్రభాకర్ పరబ్, నిర్మితి అధికారి
శ్రీ శశికాంత్ కనికదళే, సహాయ నిర్మితి అధికారి
కాగితం : 70 జి.ఎస్.ఎమ్. క్రీమ్వోవ్
ముద్రణాదేశం :
ముద్రకులు :

ప్రకాశకులు
శ్రీ వివేక్ ఉత్తమ్ గోసావి,
నియంత్రకులు,
పాఠ్యపుస్తక నిర్మితి సంస్థ,
ప్రభాదేవి, ముంబయి-25.

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య**
**సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ**
నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# ప్రస్తావన

బాలమిత్రులారా,

మీ అందరకు మూడవ తరగతిలోకి స్వాగతం. **'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం'** అను పుస్తకాన్ని క్రిందిటి తరగతిలో అభ్యసించారు. ఇప్పుడు 'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం' మూడవ తరగతి నూతన పుస్తకాన్ని మీకు అందిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది.

మీకు కొత్తవస్తువులు తయారు చేయుట, పాటలు పాడుట, కథలు వినుట, ఆటలాడుట చాలా ఇష్టం. వాటితోబాటు మీకు వాయిద్యాలను వాయించుట, నృత్యం చేయుట నాటకం వేయుట, చిత్రాలు గీయుట, అతికించుట, రంగులు వేయుట, కొత్త ఆటలు కనుగొనుట నచ్చుతుంది కదా?

ఈ అంశాలన్నీ 'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం' అను పాఠ్యపుస్తకం ద్వారా నెరవేర్చుకొను అవకాశం మీకు లభిస్తుంది. వివిధ శారీరక కదలికలు చేయుట, కొత్త ఆటలు, పరుగు పందెములు, సీతాకోకచిలుకలు, పొదుపుపెట్టె, కొబ్బరి చిప్పలతో అలంకరణ వస్తువులు తయారు చేయుట, కథలు, సంభాషణలు, కవితలు, రంగులువేయుట, శిల్పం, వాయిద్యాలను పరిచయం చేసుకొనుట ఇవన్నీ ఈ పుస్తకం ద్వారా సాధ్యం అవుతాయి. ఈ ఉపక్రమాలను చేయుట ద్వారా మీరు చాలా ఆనందిస్తారు. తయారు చేసిన కొత్త వస్తువులతో ప్రదర్శన కూడా ఏర్పాటు చేయవచ్చును. కొన్ని వస్తువులు ఇతరులకు కానుకగా కూడా ఇవ్వవచ్చును. దానివల్ల ఆనందం, ప్రశంసలు మీకు తప్పకుండా లభిస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే మీరు జీవన శిక్షణతో స్నేహం చేయనున్నారు.

'సమత నుంచి సమానత' ఈ సిద్ధాంతం ప్రకారం తరగతిలోని విద్యార్థులందరు ఆధునికతను ఆధారంగా చేసుకొని అభ్యసనం చేయనున్నారు. మీ మాదిరిగా గుణశీల, క్రియాశీల విద్యార్థులు వెలుగులోకి రావటానికి ఈ పుస్తకం ఉత్తమ సాధనం అవుతుంది. పదండి, కృతియుక్త అధ్యయన అనుభవాలను పొందుదాం!

పుస్తకంలోని నచ్చిన, మరింత మెరుగుపరచడానికి అవకాశంగల అంశాలను మాకు అభిప్రాయరూపంగా తెలియజేయుటను మరువవద్దు సుమా.

'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం' అను పాఠ్యపుస్తకంలోని అన్ని ఉపక్రమాలను ఉత్సాహంగా, విజయవంతంగా పూర్తి చేయుటకై హృదయపూర్వక అభినందనలు!

**(వివేక్ గోసావి)**
సంచాలకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్య పుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004.

పుణె
తేది: 21 ఫిబ్రవరి 2020
భారతీయ సౌరమాన తేది :
2 ఫాల్గుణం 1941

# – ఉపాధ్యాయుల కొరకు –

**ఆరోగ్యం మరియు శారీరక శిక్షణ, కార్యానుభవం మరియు కళాశిక్షణ** ఈ మూడు విషయాలను క్రమంగా **ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం** అను పేరున పాఠ్యపుస్తకంలో చేర్చడం జరిగింది. ఉపాధ్యాయులు సులభకులుగా పాత్రవహిస్తూ ఇవ్వబడిన సూచనలప్రకారం, వ్యక్తిగత సృజననుంచి ఉపక్రమాలను పూర్తి చేయించవలసి ఉంటుంది. మూడు విషయాలు కూడా పరస్పర సంబంధంతో బాటు భాష, గణితం, పరిసరాల అధ్యయనం ఈ విషయాలతో సంబంధం కలుపవచ్చును. అనుబంధపద్ధతిలో విద్యార్థులకు ఆనందదాయక అనుభవం అందించవచ్చును. శిక్షణను జీవనంతో జతచేయవచ్చును. ఆ అనుభవం జీవితమంతా ఉపయోగపడునట్లు ఉత్తమమైన ఉపక్రమాలను ఈ పుస్తకం ద్వారా అందించబడినవి. ఉపక్రమాలు పూర్తి చేయించుటకు మనం ఆ విభాగంలో నిష్ణాతులైన తల్లిదండ్రులు, ఆటగాళ్ళ, పారిశ్రామిక రంగంలోని కార్మికులు, కళాకారుల సహాయం తీసుకోవచ్చును. అంతే కాకుండా సమాచార సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన ఆధునిక సాధనాలను కూడా ఉపయోగించవచ్చును.

**ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం** పాఠ్యపుస్తకంలో కేవలం ఆరోగ్యం మరియు శారీరక శిక్షణ, కార్యానుభవం మరియు కళాశిక్షణ అను విషయాలకు సంబంధించిన ఉపక్రమాల కూర్పు కాకుండా విద్యార్థులకు వివిధ శైక్షణిక అనుభవాలు ఇవ్వడానికి చాలా రంగు రంగుల చిత్రాలు, ఉపాధ్యాయుల కొరకు స్పష్టమైన సూచనలు ఇవ్వడం జరిగింది. మూడవ తరగతి విద్యార్థుల లేఖనం, పఠనం అంతగా అభివృద్ధి చెంది ఉండరు. కాని ఆ ప్రక్రియల దిశగా మెల్లగా తీసుకువెళ్ళుటకు, అభ్యసన ప్రక్రియ చాలా ఆనందదాయకంగా చేయుటకు ఇది ఉత్తమ మార్గం.

ఈ పాఠ్యపుస్తకంలో ఒకదానికొకటి పూరకముగా ఉండే రేఖలు, ఆకారాలు, రేఖాచిత్రాలు, అక్షరాల మలుపులు, మట్టిపని, అందుబాటులోనున్న వస్తువులనుంచి అలంకరణ వస్తువులు తయారు చేయుట, జలసాక్షరత, విపత్తు నిర్వహణ నుంచి ప్రకృతిలోని వైపరీత్యాల పరిచయం, వృత్తివిద్యవైపు తీసుకుపోయే ఉత్పాదక ఉపక్రమాలు, రహదారి భద్రత, సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞాన పరిచయం, వివిధ శారీరక కదలికల సాధారణ వ్యాయామం, పరిశుభ్రత, ఆటలు, పరుగు పందెములు మరియు జీవితంతో ముడిపడిన శిక్షణ మన జీవితాంతం కలిపి ఉంచే ఉపక్రమాలను పొందుపరచడం జరిగింది. ఈ పాఠ్యపుస్తకం పిల్లలకొరకు తయారు చేయడం వలన అందులో పాఠ్యప్రణాళిక, ఉద్దేశ్యాలు, క్షేత్రాలు మరియు అన్ని ఉపక్రమాలు పొందుపరచలేదు. ఆ ఉపక్రమాలన్నింటిని అర్థంచేసుకోవడానికి పాఠ్యప్రణాళిక మరియు పాఠ్యపుస్తక సంస్థ తయారు చేసిన ఉపాధ్యాయుల హస్తపుస్తకాన్ని ఆధారంగా తీసుకోవలసి వస్తుంది.

సమావేశిత శిక్షణద్వారా విద్యార్థులందరిని సమానంగా ముఖ్య ప్రవాహంలోకి తెచ్చి వారి విద్యను నిరంతరంగా కొనసాగింపజేసే ప్రయత్నం అన్ని ఉపక్రమాల నిర్వహణనుంచి చేయవచ్చును. ప్రతి అంశం యొక్క శీర్షిక, చిత్రమయ రచన, ఉపాధ్యాయులు–తల్లిదండ్రుల కొరకు మార్గదర్శక సూచనలు మరియు విద్యార్థులు అభివ్యక్తి కొరకు నా కృత్యం అనునవి ఈ పుస్తకంలోని విశిష్టతలు అని చెప్పవచ్చును. ప్రతి విద్యార్థికి తన ఇష్ట ప్రకారం, స్వతంత్రంగా సాధన చేసి కౌశల్యాలను పొందే అవకాశం, భాగస్వామ్యపు అవకాశం లభిస్తుంది.

**'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం' మూడు విషయాలు కూడా ఒకే పుస్తకంలో చేర్చినప్పటికి వాటి ఉపక్రమాలు, పాఠ్యప్రణాళిక మరియు మూల్యాంకనం నిర్ధారించిన పీరియడ్ల ప్రకారం స్వతంత్రంగా ఏర్పాటు చేయండి.** భాష, గణితం, పరిసరాల అధ్యయనం మొదలగు విషయాలతో కలపండి. ఉపక్రమాల నిర్వహణలో వెసులుబాటు కల్పించి తరగతి రచన మార్పు, క్షేత్రసందర్శనం ఏర్పాటు, సమాచార సాంకేతిక పరిజ్ఞాన సాధనాలను సృజనాత్మకతతో ఉపయోగించవచ్చును. బోధనాభ్యసన ఉద్దేశాల పరిణామమును అర్థంచేసుకోవడానికి గీటురాయిని ఏర్పరచుకొని **నిరంతర సమగ్ర మూల్యాంకన** సాంకేతికతను ఉపయోగించవచ్చును. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల మూల్యాంకనము చేస్తునపుడు తగు జాగ్రత్త తీసుకోవాలి. విద్యార్థులనుంచి నాణ్యమైన పనిని ఆశించక వారికి అభివ్యక్తి , కృతియుక్త భాగస్వామ్యమునకు అవకాశాన్ని కల్పించడం ఆశించనైనది.

శైక్షణిక విలువలు చొప్పించడానికి మనలోని ఔత్సాహిక ఉపాధ్యాయులు తమతమ పాఠశాలల్లో వినూత్న అనుభవాలను అందించే ఉపక్రమాలను ఏర్పాటు చేస్తారు. వాటి గురించి తెలిపే ఛాయాచిత్రాలు, వీడియోలను సంస్థకు పంపించడం మరువకండి. మీ వినూత్న ఉపక్రమాలు, కొత్త సూచనలకు స్వాగతం పలుకుతున్నాము. పాఠ్యపుస్తకంలోని ఉపక్రమాలు, పూరక ఉపక్రమాలు విజయవంతంగా పూర్తి చేయబోతున్నందుకు మీ అందరికి హృదయ పూర్వక అభినందనలు!

**ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం విషయ సమితి మరియు అధ్యయన బృందం**
పాఠ్యపుస్తక సంస్థ, పుణె

| ఆడుదాం | చేద్దాం | నేర్చుకొందాం |
|---|---|---|
| Learning by Playing | Learning by Doing | Learning by Art |

## ‘ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం’ మూడవ తరగతి అధ్యయన ఫలితాలు

| క్ర.సం. | విషయం | అంశం | అధ్యయన ఫలితాలు |
|---|---|---|---|
| 1 | ఆడుదాం | 1. ఆరోగ్యం | • ఆరోగ్యం కోసం మంచి అలవాట్లను తెలుసుకొని వాటిని పాటించును.<br>• ఆటస్థలానికి సంబంధించిన అంశాల గురించి తెలుసుకొనును. |
| | | 2. వివిధ కదలికలు | • సరియైన శరీరస్థితిలో వివిధ కదలికలను సాధన చేయును. |
| | | 3. ఆటలు, పరుగు పందెములు | • వివిధ రకాల ఆటలలో అభిరుచి కనపరచును. పరుగు పందెంలో పాల్గొనును. |
| | | 4. కౌశల్యాత్మక ఉపక్రమాలు | • కౌశాల్యాత్మక ఉపక్రమాల సాధన చేయును. |
| | | 5. వ్యాయామం | • అన్ని కీళ్ళు, కండరాలను ఉత్తేజపరచే తగు వ్యాయామం చేయును. |
| 2 | చేద్దాం | 1. అవసరాధారిత ఉపక్రమాలు<br>• జలసాక్షరత<br>• విపత్తు నిర్వహణ | • తరగతి అలంకరణ చేసి దినవిశేషం, పరిసరాలలోని లఘు పరిశ్రమల వివరాలు చెప్పును.<br>• నీటి యొక్క వివిధ ఉపయోగాలు తెలుపును. నీటికి సంబంధించిన బాలగేయాలు, కథలు, నీటిని నిలువచేసే సాధనాలను తెలుపును, చిత్రాలకు రంగులు వేయును.<br>• భూకంపాలు, వరదలు, సునామీలు, దావానలం, పిడుగు పడటం వంటి విపత్తుల చిత్రాలను గుర్తించును, |
| | | 2. అభిరుచి పూరక ఉపక్రమాలు | • పరిసరాలలో అందుబాటులోగల వస్తువుల నుంచి ఆధునికతను జోడించి అభిరుచినిబట్టి వస్తువులు తయారు చేయును. |
| | | 3. కౌశల్యాధారిత ఉపక్రమాలు | • అవసరాలు, సమస్యలకు సంబంధించిన కౌశల్యపూరిత సమాజోపయోగ వస్తువులు తయారుచేయును. |
| | | 4. ఐచ్ఛిక ఉపక్రమాలు ఉత్పాదక ఉపక్రమాలు<br>• ఆహారం, వస్త్రం, నివాసం | • ఉత్పత్తికి కావలసిన ప్రాథమిక కౌశల్యాలు నేర్చుకొని పరిమిత అర్థిక ఉత్పత్తిని చేయగలిగే ఉపక్రమాలలో భాగస్వామి అగును.<br>• ఆహారం, వస్త్రం, నివాస సంబంధిత ఉపక్రమాలలో భాగస్వామి అగును. |
| | | 5. సాంకేతిక పరిజ్ఞాన రంగం, రవాణా భద్రత | • గణన యంత్రం యొక్క వివిధ భాగాలు గుర్తించి బాహ్య భాగాలను నిర్వహించును.<br>• రవాణా నియమాలను అర్థం చేసుకొనును. |
| | | 6. ఇతర రంగాలు – పశుపక్షుల పెంపకం | • వివిధ పెంపుడు జంతువులు, పక్షులను గుర్తించును, వాటి ఉపయోగాలను తెలుపును. |
| 3 | నేర్చుకొందాం | 1. చిత్రం | • అభిరుచి ప్రకారం వృత్తం, త్రిభుజం, చతుర్భుజం గీసి రంగులు వేయును.<br>• వివిధ రేఖల ఆకారానుంచి సులభమైన ఆకారాలను గీయును, నగిషీ పనులు చేయును.<br>• అచ్చు (ముద్ర) పని చేయును. రంగులను గుర్తించును, చిత్రాలకు రంగులు వేయును. సులేఖనం కొరకు రేఖలు గీయుట సాధన చేయును. |
| | | 2. శిల్పం | • మట్టిపని సహాయంతో వివిధ వస్తువులు తయారు చేయును. |
| | | 3. గానం | • బాలగేయాలు, సమూహగేయాలు లయబద్ధంగా పాడును. |
| | | 4. వాదనం | • వాయిద్యాలను పరిచయం చేసుకొనును. లయబద్ధంగా చప్పట్లు కొట్టును. |
| | | 5. నృత్యం | • చేతులు, కాళ్ళతో లయబద్ధంగా కదలికలు చేయును. బాలగేయాలు, సమూహగేయాలపై అభినయనృత్యం చేయును. |
| | | 6. నాటకం | • వివిధ కృత్యాల సహాయంతో అభినయం, నాటకాల పరిచయం చేసుకొనును. అంగిక, వాచిక అభినయం చేయును. |

# విషయ సూచిక

## ఆడుదాం


| అంశం | పుట సంఖ్య |
|---|---|
| 1. ఆరోగ్యం | 1 |
| 2. వివిధ కదలికలు | 7 |
| 3. ఆటలు-పరుగు పందెములు | 11 |
| 4. కౌశల్యాత్మక ఉపక్రమాలు | 15 |
| 5. వ్యాయామం | 23 |


## చేద్దాం


| అంశం | పుట సంఖ్య |
|---|---|
| 1. అవసరాధారిత ఉపక్రమాలు | 31 |
| 2. అభిరుచిపూరక ఉపక్రమాలు | 37 |
| 3. కౌశల్యాధారిత ఉపక్రమాలు | 40 |
| 4. ఐచ్ఛిక ఉపక్రమాలు | 43 |
| 5. సాంకేతిక పరిజ్ఞాన రంగం | 60 |


## నేర్చుకుందాం


| అంశం | పుట సంఖ్య |
|---|---|
| 1. చిత్రం | 61 |
| 2. శిల్పం | 76 |
| 3. గానం | 78 |
| 4. వాదనం | 81 |
| 5. నృత్యం | 83 |
| 6. నాటకం | 87 |

# 1. ఆరోగ్యం



## 1.1 నా దినచర్య

| సుమారుగా సమయం | దైనందిన కృత్యాలు |
| --- | --- |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |













## 1.2 శారీరక పరిశుభ్రత (స్వచ్ఛత)

నేను ఎల్లప్పుడు పరిశుభ్రత పాటిస్తాను.

కింది పట్టికను అవును/కాదు అని రాసి పూర్తి చేయండి.



| | | |
|---|---|---|
| వెంట్రుకలు | దువ్వెన, తైలము (నూనె) | |
| ముక్కు | చేతిరుమాలు | |
| కండ్లు | నీరు/చేతిరుమాలు | |
| పండ్లు | పేస్టు, బ్రష్ | |
| గోళ్ళు | నేల్‌కటర్ | |
| చర్మం | సబ్బు, చేతిరుమాలు | |






### నా కృత్యం:

మీ మిత్రుల దినచర్య(డైరీ)ని అర్థంచేసుకోండి.

- తల్లిదండ్రుల సహాయంతో దైనందిన పనుల జాబితాను తయారు చేయించండి. శారీరక పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలపండి. పరిశుభ్రత అలవడునట్లు ప్రోత్సహించండి.

## 1.3 పరిసరాల పరిశుభ్రత





తరగతి గది, పాఠశాల పరిసరాల పరిశుభ్రత





ఇల్లు, ఇంటి పరిసరాల పరిశుభ్రత

| క్రమసంఖ్య | కృత్యం | అప్పుడప్పుడు | ఎల్లప్పుడు |
|---|---|---|---|
| 1 | మీ గదిని పొందికగా ఉంచండి | | |
| 2 | మీ వస్తువులు వాటి చోట సవ్యంగా ఉంచండి | | |
| 3 | ఇల్లు శుభ్రముగా ఉండునట్లు జాగ్రత్త వహించండి | | |
| 4 | చెత్తను చెత్తకుండీలోనే వేయండి | | |
| 5 | పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి | | |

- ఇంటి పరిసరాలు, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచమని చెప్పండి. పరిశుభ్రత ప్రాముఖ్యతను అవగతం చేయండి. పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండునట్లు దృష్టి పెట్టండి. పై పట్టికలో కృత్యం ఎదురుగా (✓) లేక (✗) గుర్తులు పెట్టమని చెప్పండి.



## 1.4 ఆహారం

తాజా మరియు వేడి ఆహారం భుజించండి. ఆకుకూరలు, పండ్లు ఆహారంలో చేర్చండి. కూరగాయలు, పండ్లు శుభ్రంగా కడగండి. దానివలన క్రిములు పొట్టలోనికి చేరవు. దినంలో తగినన్ని నీళ్లు తాగండి.

మీరు దినమంతా ఏ ఆహారం తీసుకుంటారో దాని పట్టికను తయారు చేయండి.





| ఉదయం (అల్పాహారం) | మధ్యాహ్నం (భోజనం) | సాయంత్రం (అల్పాహారం) | రాత్రి (భోజనం) |
|---|---|---|---|
| | | | |



## 1.5 విశ్రాంతి, నిద్ర

రాత్రి త్వరగా నిద్రించాలి.

ఉదయం త్వరగా నిద్రలేవాలి.


కనీసం 7 నుంచి 8 గంటలు నిద్రించండి.

◆ దినమంతా తీసుకొనే ఆహార జాబితాను తయారు చేయించండి. ఆహారం ప్రాముఖ్యతను అవగతం చేయించండి. రోజువారీ భోజనం ఇంట్లో వండిన భోజనాన్ని ఆనందంగా తినడం. అన్నిరకాల ఆకుకూరలు భుజించే అలవాటు అగునట్లు సూచనలు ఇవ్వండి.

## 1.6 మరుగుదొడ్లను ఉపయోగించుట

మలమూత్రాలు వచ్చునపుడు ఆపుకోకూడదు.

మలమూత్రాలు విసర్జించిన తరువాత కాళ్ళుచేతులు శుభ్రంగా కడుగుకోవలెను.




## 1.7 వ్యాయామం



క్రమబద్ధంగా వ్యాయామం చేయండి.

వ్యాయామం వలన శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.

వ్యాయామం వలన శరీరం నమ్యతగా (వంగేగుణం) తయారగుతుది.

అధికంగా పరుగెత్తుటకు వీలైన మైదాన ఆటలు ఆడండి.

## 1.8 చెడు అలవాట్ల నిరోధం





1. బయట అమ్మే పదార్థాలను అతిగా తిన్నా, తాగినా ఆరోగ్యం పాడవుతుంది. బయటి పదార్థాలు, శీతలపానీయాల వంటి పదార్థాలను మాటిమాటికి తినకండి.
2. టీ.వి., సంగణకము, చరవాణి (మొబైల్) ని అధికంగా ఉపయోగించినచో కండ్లకు హాని కలుగవచ్చును. టీ.వి. ని అతి దగ్గరినుంచి చూడకండి.
3. సార్వజనిక స్థలాలలో ఉమ్మివేయడం, చెత్తవేయడం మరియు మలమూత్రాలను విసర్జించడం వంటివి చేయకండి.



◆ మంచి అలవాట్లు, చెడు అలవాట్ల గురించి తెలిపి మంచి అలవాట్ల ప్రాముఖ్యతను అవగతం చేయండి.

## గుర్తుంచుకోండి



- ఆట మైదానం పరిశుభ్రంగా ఉంచండి.
- వదులుగా ఉండే నూలు దుస్తులు ధరించండి.
- ఆడేటపుడు కాన్వాస్ బూట్లు ధరించండి.
- ఆటవస్తువులను సరిగా కనిపెట్టుకొని ఉండండి.
- రోడ్డుపై ఆడకండి.
- చీకటి ప్రదేశంలో, నిర్జన ప్రదేశంలోకి వెళ్ళి ఆడకండి.

## 1.9 ప్రథమచికిత్స-రక్తస్రావం



- మైదానంలో ఆడుతున్నపుడు ప్రథమచికిత్స పెట్టె ఎల్లప్పుడు దగ్గర పెట్టుకోండి.
- మైదానంలో కింద పడినప్పుడు లేక గాయమైనప్పుడు వెంటనే మీ ఉపాధ్యాయులకు చెప్పండి.
- ప్రథమచికిత్స పెట్టెలో ఏ వస్తువులు ఉన్నాయో చూడండి.



## 1.10 దుస్తులు

శరీర రక్షణ కోసం ఋతువులను బట్టి దుస్తులు ధరించడం అవసరమవుతుంది. వానాకాలంలో గొడుగు, రేన్‌కోట్ వాడటం వలన మనం తడిచిపోము. చలికాలంలో వెచ్చని దుస్తులు, ఉన్నిశాలువలు, స్వెటర్, చెవిటోపీలు ధరించటంవలన చలిబాధ తప్పుతుంది. ఎండాకాలంలో ఎండనుంచి కాపాడుకోవడానికి తలకు రుమాలు, టోపీ, తువాలు, స్కార్ఫ్ కట్టుకోవడం అవసరం. కండ్లకు నల్లటి అద్దాలు (గాగుల్స్) పెట్టుకోవటం కూడా లాభదాయకం.

# 2. వివిధ కదలికలు

## 2.1 వివిధ కదలికలు



రకరకాల బాటలు/రోడ్లపై నడవటం



లాంగ్‌జంప్ చేయటం



పరుగెత్తటం, పట్టుకోవటం, వెంబడించటం



గోడకు ఆనుకొని సమతౌల్యం పాటించుట

- వివిధ కదలికలను చేయించండి. గుండ్రంగా తిరటం, గంతులు వేయటం వంటి కదలికలు చేస్తున్నపుడు భద్రతపై దృష్టి పెట్టాలి. ఈ కదలికల సహాయంతో ఆటలు, పరుగు పందేలలో పాల్గొనవలెనని చెప్పండి.

## 2.2 అనుకరణాత్మక కదలికలు (దుముకుట)



ఆర్చ్ జంప్



టక్ జంప్



స్టార్ జంప్

### నా కృత్యం:

**కింది తరగతిలో నేర్చుకోన్న వివిధ జంప్‌లు, జంతువుల కదలికలు చేసి చూడండి.**

- దుముకుట/గెంతుట, ఇతర కదలికలను ప్రత్యక్షంగా చేసిచూపండి. ఈ కదలికలు మరియు గంతులకు సంబంధించిన వ్యక్తిగత, సామూహిక పోటీలను పెట్టవచ్చు.
- సరియైన శరీరస్థితికి సంబంధించిన సూచనలు ఇవ్వండి.

## 2.3 వస్తువులు, సహచరులతో చేయవలసిన కదలికలు





తాడుతో గంతులు (స్కిప్పింగ్) (వ్యక్తిగతం)



తాడుతో గంతులు (సామూహికం)



లగోరీ



చిర్రగోనె (గిల్లిదండ)

### నా కృత్యం:

మీ మిత్రులతో మీరు ఏ యే ఆటలు ఆడుతారు, అందుకోసం ఏ వస్తువులు అవసరమో జాబితా తయారు చేయండి.

- సహచరులకు సహాయం చేయగలిగే అలవాటును కలిగించండి. సాధనతో చాలా మంచి కౌశల్యములు పెంపొందించుకొనుటకు ప్రోత్సహించండి. ఈ కదలికల ఆధారంగా చిన్నచిన్న ఆటలు, పరుగు పందెములు నిర్వహించండి.
- గెలుపొందిన ఆటగాళ్లను చప్పట్లతో అభినందించండి.

## 2.4 సరియైన శరీరస్థితి



నిలుచుండుట



నడచుట



చదువుట



రాయుట



బరువు ఎత్తుట



భోజనం చేయుట

### నా కృత్యం:

చిత్రంలో చూపిన కృత్యం చేస్తున్నపుడు మన శరీరస్థితి సరిగా ఉందా లేదా చూడటం. సరిగా లేకపోతే సరిచేయుట.

- సరియైన శరీరస్థితి గురించి సూచనలు ఇవ్వండి. రాస్తున్నపుడు, చదువుచున్నపుడు, బల్లపై కూర్చుంటున్నపుడు శరీరస్థితి సరిగా ఉండునట్లు దృష్టి పెట్టండి.

# 3. ఆటలు, పరుగు పందెములు

## 3.1 మనోరంజమైన ఆటలు



తాడు లాగుట



ఫయర్ ఇన్ ద మౌంటెన్ రన్ రన్ రన్



సంగీతం కుర్చీ (మ్యూజికల్ చైర్)



తలపైనుంచి బంతి ఇవ్వటం



రింగ్ బంతి



బంతిని తీసుకొని వెళ్ళుట

- మనోరంజక వివిధ ఆటలు ఆడించండి. విద్యార్థులందరు క్రియాశీలకంగా పాల్గొనునట్లు చూడండి.
- భద్రతదృష్ట్యా మైదానం, ఆటవస్తువులు, ఇతర విషయాలపై దృష్టి పెట్టండి. దివ్యాంగులు, అనారోగ్యంగా ఉన్న విద్యార్థులు ఆడగలిగే ఆటలను ఆడించండి.

## 3.2 కూర్చుండి ఆడే ఆటలు







చదరంగం



క్యారం

## 3.3 స్థానిక, సంప్రదాయ ఆటలు



స్పృశించటం (పట్టుకోవటం)



కోతికొమ్మచ్చి ఆట

- ఆటల మైదానంలో ఆడే సౌకర్యం లేక పోతే కూర్చుని ఆడే ఆటలను నిర్వహించండి. పర్యాయ ఆటలు వెదికి విద్యార్థులను వివిధ రకాల ఆటలు ఆడునట్లు ప్రోత్సహించండి. ◆ విద్యార్థులు ఏయే స్థానిక ఆటలు, సంప్రదాయ ఆటలు ఆడుతారో వాటిని నమోదు చేయండి.

## 3.4 చిన్న ఆటలు



కాళ్ళ సందులోనుంచి బంతిని విసరుట



గురిచూసి కొట్టుట



బంతిని గెలుచుకొనుట



రుమాలు విసరుట

### నా కృత్యం:

నీడను పట్టుకొనుట, మేక-పులి, రప్పారప్పే, రింగ్ పట్టుకోవటం వంటి ఆటల గురించి వివరించి మీ మిత్రులతో ఆడండి.

- ఆటల ద్వారా వేగం, సమతౌల్యం, కండరాల దృఢత, కండరాల బలం, శరీర కదలికలు అభివృద్ధి చెందుతాయి. వీటన్నింటి వలన భవిష్యత్తులో ఏదేని ఒక ఆటలో నిష్ణాతులు కాగలరని తెలపండి.
- చిన్న ఆటల నుంచి నియమాలను పాటించడం నేర్పించండి.

## 3.5 వివిధ పరుగు పందెములు



కుంటుడు (లంగడీ) పరుగు పందెం



బంగాళదుంప పరుగు పందెం



నిమ్మకాయ–చంచా పరుగు పందెం



కర్ర సమతౌల్యపు పరుగు పందెం

### నా కృత్యం:

**వెనుకకు పరుగెత్తుట, ఖజానా ఎత్తుకెళ్ళుట వంటి పరుగుపందెముల గురించి తెలుసుకొని మిత్రులతో ఆడండి.**

- వివిధ రకాల సామూహిక, వ్యక్తిగత పరుగుపందేలను నిర్వహించండి. ప్రారంభ, ముగింపు రేఖలను మొదటనే నిర్ణయించండి.
- పరుగుపందెం జరుగుతున్నపుడు విద్యార్థులు నియమాలు ఉల్లంఘించకుండా చాలా శ్రద్ధ వహించండి. గెలుపొందిన ఆటగాన్ని, జట్టును కరతాళధ్వనులతో, మాటలతో అభినందించండి. ఓడిన ఆటగాళ్లను కూడా పాల్గొన్నందుకు అభినందించండి.
- ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ విద్యార్థులను కూడా ఆటలు, పరుగు పందెములలో వారి సామర్థ్యాన్నిబట్టి పాల్గొనునట్లు చేయండి.

# 4. కౌశల్యాత్మక ఉపక్రమాలు

## 4.1 జిమ్నాస్టిక్స్



చక్రాకార గంతు (పల్టీలు వేయుట)

## 4.2 అథ్లెటిక్స్



ఎత్తు గెంతుట (హై జంప్)

**గుర్తుంచుకోండి::**

**సొంత సామర్థ్యాన్ని గుర్తించి పై కౌశల్యాల మార్గదర్శనం తీసుకొని సాధన చేయండి. ప్రతి కౌశల్యం గురించి శాస్త్రబద్ధ సమాచారం తెలుసుకోండి. దుడుకుతనం లేక తొందరపాటుతనం చేయకండి. లాంగ్ జంప్ గురించి తెలుసుకోవటం మాత్రమే ఆశించనైనది. (తక్కువ ఎత్తు పైనుంచి గెంతడం సాధన చేయండి)**

- పై ఉపక్రమాలకు పూర్వం ఉత్తేజక క్రియలు చేయించండి. పిల్లిమొగ్గ (పల్టీలు) వేయుటకు ముందు విద్యార్థులను ముందు/వెనుక పిల్లిమొగ్గల సాధన చేయించండి. చేతులు, కాళ్ళు సరియైన స్థితిలో ఉన్నాయా లేదా దృష్టిసారించండి. లాంగ్ జంప్, హై జంప్ నిర్వహిస్తున్నపుడు భద్రత గురించిన జాగ్రత్తలు తీసుకోండి.

## 4.3 ప్రాథమిక క్రీడా కౌశల్యాలు



కబడ్డీ (హుతూతూ)



కరాటే


### నా కృత్యం:

**వార్తా పత్రికలు, మాసపత్రికల్లో ప్రచురించిన కరాటే ఆటల చిత్రాలను సేకరించండి.**

- కరాటే ఆటలలోని మెళకువలను పరిచయం చేయండి. ఉదా., ఊపిరి బిగపట్టటం, చేతులు చాచటం, కాలు పట్టటం, నడుము పట్టటం, కాలు విదల్చటం, చేతులు పట్టుకోవటం మొదలగునవి. **కరాటే**–బో(వందనం చేయుట), పంచ్ (పిడికిలి విసరుట) భంగిమ, కిక్, బ్లాక్ మెదలగునవి.

# హాండ్ బాల్







## నా కృత్యం:

**హాండ్ బాల్ లేక దాని ఆకారంలో ఉండి చేతితో పట్టుకొనుటకు వీలుగా ఉన్న బంతితో సాధన చేయండి.**

- పై ఆటల ప్రాథమిక కౌశల్యాల కృత్యాన్ని చేయించండి. ఆట నియమాలు చెప్పండి. విద్యార్థుల కౌశల్యాలను అంచనా వేసి వాని ననుసరించి సాధన చేయించండి. ఉదా., బంతిని మెల్లమెల్లగా నేలకు కొట్టుట పరుగెత్తుట, బంతిని పట్టుకొనుట, బంతి విసురుట, గోల్ చేయుట మొదలగునవి.

# సాఫ్ట్‌బాల్





## నా కృత్యం:

**సాఫ్ట్‌బాల్ ఆట ప్రాథమిక కౌశల్యాలకు సంబంధించిన సరియైన కృత్యం చేసే ప్రయత్నం చేయండి.**

- రబ్బరు బంతి సహాయంతో నేర్పండి. సాధన చేస్తున్నపుడు ప్రాథమిక కౌశల్యాలు, సామర్థ్యాలు అభివృద్ధి చెందునట్లు శ్రద్ధ వహించండి. బ్యాటింగ్, ఫీల్డింగ్, థ్రోయింగ్, పిచింగ్, క్యాచింగ్, బేస్ రన్నింగ్ మొదలగునవి. సరియైన శరీర స్థితి, భద్రతపై శ్రద్ధ వహించండి.

## 4.4 మానవ పిరమిడ్లు

పిరమిడ్ అనగా ఒకరిపై ఒకరు నిలబడి తయారు చేసిన ఆకర్షక నిర్మాణం. ఈ నిర్మాణం వస్తువులతో, అటులనే మానవులతో చేయబడుతుంది. మానవులు ఒకరిపై ఒకరు నిలబడం వలన ఏ పిరమిడ్ తయారవుతుందో దానిని 'మానవ పిరమిడ్' అని అంటారు.









### నా కృత్యం:

పెద్దల పర్యవేక్షణలో జాగ్రత్తగా ఎక్కుతూ మానవ పిరమిడ్‌గా ఏర్పడండి.

- విద్యార్థుల వయస్సు, సామర్థ్యం, ఆసక్తిని పరిగణలోనికి తీసుకొని పిరమిడ్ నిర్మాణం చేయండి. మొదట చిత్రం లేక ఛాయాచిత్రం చూపించి పిరమిడ్ దొంతరల గురించి తెలపండి. సరియైన స్థితి గురించి తెలపండి. భద్రతా దృష్ట్యా సరియైన జాగ్రత్తలు తీసుకోండి.
- విశేష కార్యక్రమాల సమయంలో పిరమిడ్‌లను ప్రదర్శించడం చేయండి. అందుకోసం అవసరమైన సాధన చేయించండి. సాధ్యమయినచో సంగీత తాళబద్ధతననుసరించి ప్రయోగం చేయండి. అది ఆకర్షణీయంగా ఉంటుంది.

## 4.5 సుప్రసిద్ధ భారతీయ ఆటగాళ్ళు




సచిన్ తెండూల్కర్
క్రికెటర్



పి.టి. ఉష
పరుగుల రాణి



పి. వి. సింధు
బ్యాడ్‌మింటన్



ఖాశాబా జాధవ్
కుస్తీ

### నా కృత్యం:

పరిసరాలలోని ఆటగాళ్ల వివరాలు సేకరించి వాటిని గురించి తరగతి గదిలో చెప్పండి. మాసపత్రికలు లేదా వార్తాపత్రికలలో వచ్చే ఆటలు, ఆటగాళ్ల ఛాయాచిత్రాలను సేకరించండి.

- వీడియోల సహాయంతో నేర్పండి. పరిచిత ఆటగాళ్ల వివరాలను అడగండి. అపరిచిత ఆటగాళ్ల గురించి తెలుపండి.

## 4.6 వివిధ ఆటల మైదానాలు



క్రికెట్



ఖో ఖో



టెన్నిస్



వాలీబాల్

**నా కృత్యం:**

**రకరకాల ఆటల మైదానాలను పరిశీలించుట.**

- విविధ ఆటలు మరియు మైదానంలో వాటి వైవిధ్యతల గురించి తెలియజేయండి. పై తరగతి పిల్లలు ఆడుతున్నపుడు వారికి ప్రత్యక్షంగా మైదానంలో చూపించండి.

## నా కృత్యం:

నాకు ఇష్టమైన ఆట

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

..........................................................................................................................................................

చిత్రాకృతి / ఫోటో

- నచ్చిన ఆటల పేర్లు రాయమని చెప్పండి. ఆ ఆట వస్తువుల చిత్రాలను గీయమని చెప్పండి. ఆ ఆట ఎందుకు నచ్చిందో అడగండి.

# 5. వ్యాయామం

## 5.1 ఉత్తేజక వ్యాయామం

ఏదేని ఆట ఆడేముందు శరీరాన్ని అందుకు సిద్ధం చేయవలసి వస్తుంది. ఆడేందుకు ఉత్సాహం కలిగించ వలసి వస్తుంది. అందుకోసం ఏ వ్యాయామాలు అవసరమవుతాయో వాటిని 'ఉత్తేజక వ్యాయామాలు' అంటారు. కొన్ని సరళ ఉత్తేజక వ్యాయామాలు కింది విధంగా ఉన్నాయి.

1. మైదానంలోకి వచ్చిన తరువాత కొంతసేపు మెల్లగా, కొంతసేపు వేగంగా పరుగెత్తుట.
2. మెట్లు వేగంగా ఎక్కుట, దిగుట.
3. సూర్యనమస్కారాలు ప్రత్యేక వేగంతో చేయుట.
4. వేగంగా కుంటుట.
5. వివిధ జంతువుల నడకలను అనుకరించుట.

కొన్ని ఉత్తేజక వ్యాయామాలు



1



2

### నా కృత్యం:

ఉత్తేజక వ్యాయామాల సాధన చేయుట. ఉదా., సాగుట, వంగుట, మలుగుట, ముడుచుకొనుట, కీళ్లు తిప్పుట మొదలగునవి.

- విద్యార్థుల శారీరక సామర్థ్యాన్ని బట్టి వ్యాయామాన్ని ఎంచుకోవాలి. శరీరం అలసిపోయేంతవరకు వ్యాయామం చేయ్యనివ్వరాదు. వ్యాయామంలో ఆనందం కలగాలి. కింది తరగతిలోని ఉత్తేజక వ్యాయామాలను సాధన చేయించండి.

## 5.2 సూర్య నమస్కారం



## 5.3 తాళబద్ధ వ్యాయామం



మూల స్థితి

### 1వ విధానం : కూర్చొని కవాతు

1. నేలపై సకులంముకులం (బాసింపట్టు/పద్మాసనం) వేసుకొని కూర్చోవాలి. రెండు చేతులు ప్రక్కన నేలను తాకించకుండా కొంత పైకి లేపి ఉండాలి.
2. రెండు చేతులు చెవులకు అంటుకొనునట్లు చక్కగా తలపైకి తీసుకెళ్లి నమస్కారం స్థితిలోకి తేవాలి.
3. రెండు చేతుల నమస్కారం స్థితిలో తలపై ఆనించాలి.
4. మరల చేతులను తలపైకి తీసుకువెళ్ళండి. (2) మాదిరి. ప్రారంభ స్థితి (1) రావాలి.



1



2



3



4

◆ ఏరకానికైనా ప్రారంభస్థితి చిత్రం/ఆకృతి సంఖ్య 1 మాదిరిగానే ఉంటుందని చెప్పండి. వంతులవారిగా జట్టునాయకుణ్ణి ఎన్నుకొని వ్యాయామ ప్రకారాన్ని చేయించండి.

## 2వ విధానం : నిల్చొని కవాతు



మూల స్థితి 1 2 3 4

రెండు చేతులలో పుష్పగుచ్ఛం లేక రంగు ఈకల గుచ్ఛం, రంగురంగుల రుమాలు, బంతి ఇచ్చినట్లయితే కవాతు ఆకర్షణీయంగా ఉంటుంది.



మూల స్థితి 1 2 3 4

◆ పై చిత్రాలలో తాళబద్ధ వ్యాయామం/కవాతుల కొన్ని నమూనా ప్రకారాలు విధానాలు ఇవ్వబడినవి. మీ వీలును బట్టి వివిధ రకాలను సాధన చేయించండి. ◆ మీ కల్పనాశక్తిని ఉపయోగించి కొత్త రకాన్ని నేర్పించి దానిని ప్రదర్శించుటకు కూడా ఉపయోగించ వచ్చును.

## గాలి బుడగ వ్యాయామం



మూల స్థితి 1 2 3 4

## కర్ర కవాతు



మూల స్థితి 1 2 3 4

## రుమాలు కవాతు



మూల స్థితి 1 2 3 4

## నా కృత్యం:

కింది తరగతిలోని కవాతులను సాధన చేయుట.

- పై చిత్రాలలో తాళబద్ధ వ్యాయామం/కవాతుల కొన్ని నమూనా ప్రకారాలు ఇవ్వబడినవి. మీ వీలును బట్టి వివిధ ప్రకారాలు సాధన చేయించండి.
- మీ కల్పకతను ఉపయోగించి కొత్త ప్రకారం నేర్పించి దానిని ప్రదర్శించుటకు కూడా ఉపయోగించ వచ్చును.

## 5.4 యోగ

### 1. ప్రాణాయామ పూర్వ సంసిద్ధత

#### 1.1 ఛాతీని ఉబ్బించి శ్వాస తీసుకోవటం, విడువటం.



1. సులభంగా కూర్చోండి.
2. ఛాతీని ఉబ్బిస్తూ ముక్కుతో దీర్ఘశ్వాస తీసుకోండి.
3. శ్వాసను మెల్లమెల్లగా విడవండి.
4. ఒక చేతిని ఛాతీపై పెట్టి మళ్ళీ ఛాతీ పూర్వస్థితికి వచ్చునట్లు దృష్టి పెట్టండి.

#### 1.2 పొట్టను ఉబ్బిస్తూ శ్వాస తీసుకోవటం, విడవటం.



1. సులభంగా కూర్చోండి.
2. నిదానంగా పొట్టను ఉబ్బిస్తూ ముక్కుతో దీర్ఘశ్వాస తీసుకోండి.
3. శ్వాసను మెల్లమెల్లగా విడవండి.
4. ఒక చేతిని పొట్టపైనుంచి పొట్టను పూర్వస్థితికి వచ్చునట్లు చూడండి.

#### 1.3 బిగ్గరగా ఊదుట.



1. సులభంగా కూర్చోండి.
2. దీర్ఘశ్వాస తీసుకోండి.
3. తక్కువ సమయంలో అత్యధిక వేగంతో గాలిని విడవండి.

#### 1.4 ప్రశాంతంగా కూర్చుండుట.



1. సులభంగా కూర్చోండి.
2. కండ్లు మూసుకోండి.
3. ఎప్పటిమాదిరిగా ఉచ్ఛ్వాసనిశ్వాసలు చేస్తూ రెండు మూడు నిమిషాలు ప్రశాంతంగా కూర్చోండి.

# 2. ఆసనాల పూర్వ సంసిద్ధత

ఆసనాలు అనగా రకరకాల శరీరస్థితులు. ఆసనాల వలన ఆరోగ్యవంతమైన జీవనం గడుపవచ్చును. యోగాభ్యాసంలో వివిధ ఆసనాలు ఇవ్వబడినవి.

ఆసనాలు ఉత్తమ రీతిలో చేయబడుటకు ప్రకృతిలోని జంతువులు, పక్షులు, చెట్ల వంటి వాటివలె కదలికలు చేయాలి.




## 2.1 సీతాకోకచిలుక వంటి కదలికలు

1. ఆకృతిలో చూపించిన ప్రకారం వేసుకొని నేలపై కూర్చోండి.
2. రెండు చేతులతో అరికాళ్ళను పట్టుకోండి.
3. రెండు మోకాళ్ళను నేలనుంచి పైకి కిందికి కదిలింప చేయండి




## 2.2 పాము వంటి శరీరస్థితి

1. బోర్లా పడుకోండి.
2. రెండు అరిచేతులను ఛాతీవద్ద పెట్టండి.
3. నడుమునుంచి శరీరాన్ని పైకి లేపి తలను వెనుకకు ఎత్తి ఉంచండి.



## 2.3 గడ్డి ఆకుల మాదిరిగా కదలటం.

1. నిలబడి చేతులు పైకెత్తండి.
2. నడుముపై భాగం, చేతులనుపైకెత్తి ఎడమవైపుకు కుడివైపుకు ఊపండి.



## 2.4 పర్వతం వంటి శరీరస్థితి

1. రెండు చేతులు నేలపై పెట్టండి. అరిచేతులను బోర్లించి ఉంచండి.
2. నడుమును వీలైనంత ఎత్తుకు లేపుటకు ప్రయత్నించండి.
3. రెండుచేతుల సందునుంచి తలను లోనికి తీసుకోండి.

## వివిధ శరీరస్థితులు













- పై చిత్రాలలో వివిధ శరీరస్థితుల కొన్ని నమూనాలు ఇవ్వబడినవి. మీ వీలును బట్టి శరీరస్థితుల వివిధ ప్రకారాలను చేయండి. ఉదా., నిల్చొని, కూర్చొని, వెల్లకిలా పడుకొని, పొట్టపై పడుకొని విద్యార్థుల శారీరక సామర్థ్యాన్ని బట్టి ప్రకారాలను చేయమని చెప్పండి.

# 1. అవసరాధారిత ఉపక్రమాలు

## (1) సంస్కృతి, కార్యజగతి పరిచయం

### 1.1 తరగతి అలంకరణ.



అలంకరణ కొరకు వస్తువులు.

(పూలమాలలు, గుచ్ఛములు) పూవులు, ఆకులు తెద్దాం. వాటితో మాలలు కడదాము.

తరగతిగది గుమ్మానికి, కిటికీలకు వాటిని కడదాము.

కొన్ని పుష్ప గుచ్ఛాలను తయారు చేద్దాము. బల్లపై వాటిని పెడదాము.

ఈ విధముగా తరగతిని అలంకరిద్దాము.




మాలలు (దండలు) కట్టుటకు ఏయే పూవులు కావాలి?

చేమంతి, బంతి, మల్లె, గులాబి, లిల్లీపూలు, మొల్ల, నందివర్ధనం పూవుల మాలలు బాగుంటాయి.

ఏ ఆకులు తీసుకోవాలి?

నందివర్ధనం, అశోక, మామిడి ఆకులు తీసుకోవాలి.



కాని ఒక ముఖ్యమైన వాటిని మరచిపోయాం!

ఏంటి అది?

సూది, దారం వద్దా?

అవును మరి! పూలహారాలు గుచ్చడం కొరకు ప్రత్యేక సూది, దారం దొరుకుతుంది.

వాటిని తెద్దాం. బుట్ట, వార్తాపత్రిక కాగితాలు, పుష్పగుచ్ఛం కోసం పుల్లలు, కత్తెర కూడా కావాలి.

**ఇలా చేద్దాం:**

1. సూదిబెజ్జంలో చాలా పొడవైన దారం దూర్చాలి.
2. వార్తాపత్రిక కాగితంపై పూవులు, ఆకులు పరచి మాలకోసం కావలసిన విధంగా వాటిని అమర్చుకోవాలి.

3. ఒకరు సూదితో పూవులను గుచ్చాలి. మరొకరు ఆ పూవులను మెల్లగా దారం చివరివరకు తీసుకెళ్ళాలి. ఇంకొకరు ఆ చివరను నేలకు తాకకుండా కొంచెం పైకి ఎత్తి పట్టుకొని ఉండాలి.
4. ఈ విధంగా పూవులు, ఆకులతో అలంకృతమైన మాల తయారు చేద్దాం. మధ్యలో పెద్ద పూవులను గుచ్చాలి.







**ఇవి గుర్తుంచుకోండి:**

1. సూదిని చేతిలో గుచ్చుకోకుండా జాగ్రత్తపడండి.
2. పని పూర్తయిన తరువాత కాగితం లేక దారం ఉండకు సూదిని గుచ్చి ఉంచండి.
3. మాల నేలకు తాకి మురికి అవ్వకుండా జాగ్రత్త పడండి.

## నా కృత్యం:

1. ఎండిన కొమ్మలు, పూవులు, గడ్డి, కాగితం మొదలగు వాటిని అలంకరణ కోసం ఎలా ఉపయోగిస్తావు?
2. పూల అంగడిని సందర్శించి అధిక వివరాలు సేకరించండి.





◆ అవసరమైన మార్గదర్శనం చేయండి. సృజనాత్మకంగా కృత్యం చేయనీయండి. ◆ పూల అంగడి గురించి మరిన్ని వివరాలు తెలియజేయండి.

## (2) జలసాక్షరత

### 2.1 గృహసంబంధ నీటిని పొదుపుగా వినియోగించుట.

**గృహసంబంధ నీటి వినియోగం**

గృహసంబంధ నీటి వినియోగం కింది విధంగా జరుగును.




బట్టలు, వంటపాత్రలు శుభ్రపరచుట కొరకు



త్రాగుట కొరకు



వంట కొరకు



చేతులు శుభ్రంగా కడుగుకొనుట కొరకు



పెరటితోట, పూలమొక్కల కొరకు

- నీటి వినియోగానికి సంబంధించి సరియైన మార్గదర్శనం చేయండి.
- నీటి వినియోగం, పొదుపు ఎలా చేయ వచ్చునో అను అంశంపై చర్చించండి.

కింది చిత్రాలను చూడండి. సరియైన, సరికాని కృత్యాన్ని గుర్తించండి. సరియైన కృత్యానికి ఒప్పు గుర్తు (✓), సరికాని కృత్యానికి తప్పు (✗) గుర్తు పెట్టండి.

| చిత్రాలు | తప్పు/ ఒప్పు | చిత్రాలు | తప్పు/ ఒప్పు |
|---|---|---|---|
|  | |  | |
|  | |  | |
|  | |  | |

- నీటి వినియోగం గురించి సరియైన కృత్యాలేవో, సరికాని ఏవో తెలుపండి.
- నీటిని ఎలా పొదుపు చేయవచ్చునో చర్చించండి, గృహసంబంధ నీటి లెక్కలను చేయుట నేర్పించండి.

## 2.2 వ్యవసాయం, పరిశ్రమల కొరకు నీటిని పొదుపుగా వినియోగించుట.

### (1) వ్యవసాయం కొరకు నీరు

వ్యవసాయం ద్వారా మనకు ఆహారధాన్యాలు లభిస్తాయి. వ్యవసాయం కొరకు చాలా నీరు కావలసి వస్తుంది. నీరు లేకపోతే పంటలు ఎండిపోతాయి. వర్షాలు బాగా కురిస్తే ధాన్యం బాగా లభిస్తుంది. కాని అప్పుడప్పుడు వర్షం చాలా తక్కువగా కురుస్తుంది. కొన్నిచోట్ల చాలా ఎక్కువ వర్షం కురుస్తుంది. కొన్నిచోట్ల వర్షమే కురువదు.

అటువంటి సమయాల్లో బావులు, నదులు, చెరువులలోని నీటిని వ్యవసాయం కోసం ఉపయోగిస్తారు. ఆ నీరు నిలువచేయబడినది కాబట్టి వృధా కాదు. కింది జాగ్రత్తలు తీసుకోవాలి.

- నీటిని పంటల అవసరాన్ని బట్టి పారించాలి.
- తక్కువ నీరు అవసరమయ్యే పంటలు పండించాలి.
- నీటిని సాధ్యమైనంతవరకు మొక్కల వేర్లకు పట్టాలి.
- బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి పద్ధతులను ఉపయోగించాలి.





బిందు సేద్యం



తుంపర సేద్యం

### నా కృత్యం:

పాఠశాల తోట, ఇంటి పెరటితోట లేక కుండీలలో నాటిన మొక్కలకు అవసరాన్ని బట్టి నీరు పోయండి.

- ఏ పొలాలలో నీటిని పుష్కలంగా వాడతారో, ఏ పొలాలకు పొదుపుగా నీటిని ఉపయోగిస్తారో అటువంటి పొలాలను క్షేత్ర సందర్శనం కోసం ఎన్నుకోండి. వాటిలో భేదాన్ని అవగతం చేయండి.
- దగ్గరలోని ఏదేని ఒక పరిశ్రమ/లఘుపరిశ్రమను సందర్శించి నీటి సరఫరా గురించి వివరాలు తెలుసుకోండి.

# (3) విపత్తు నిర్వహణ

## ప్రకృతి విపత్తు (వీడియో, చిత్రాల ద్వారా విపత్తుల పరిచయం)

**విపత్తు అనగా ఆపద.**

**చిత్రపఠనం: 1**



ఈ చిత్రంలో మీరు ఏమి చూస్తున్నారు?


.......................................................

.......................................................

.......................................................

.......................................................

**చిత్రపఠనం: 2**



ఈ చిత్రంలో మీకు ఏమి కనిపించింది?

.......................................................

.......................................................

.......................................................

.......................................................

**చిత్రపఠనం: 3**



ఈ చిత్రంలో ఎక్కడ నిప్పంటుకొన్నది? అందువలన ఏం జరిగింది?

.......................................................

.......................................................

.......................................................

.......................................................

అడవిలో రాజుకున్న (అంటుకున్న) నిప్పును 'దావానలం' అంటారు.

◆ వాతావరణంలో జరిగే మార్పుల వలన భూకంపాలు, తుఫానులు (గాలివాన), వరదలు, దావానలం వంటి ఆపదలు సంభవిస్తాయి. వాటి వలన చాల నష్టం జరుగుతుంది. ఈ ఆపదలను ప్రకృతి విపత్తులు లేదా ప్రకృతి వైపరీత్యాలు అని అంటారని తెలుపండి.


# 2. అభిరుచి పూరక ఉపక్రమాలు

## 1. కాగితపు పెట్టెతో పొదుపుపెట్టెను తయారు చేయుట.












- పై ఛాయాచిత్రాలలో చూపిన పొదుపుపెట్టెలు విద్యార్థులు తయారు చేసినవి. విద్యార్థుల అభిరుచి ప్రకారం పని చేయనీయండి. అవసరాన్ని బట్టి మార్గదర్శనం చేయండి. కాగితపు పెట్టెకు పైసలు వేయుటకు వీలైన చీలికను మీరే పెట్టి పిల్లలకు ఇవ్వండి.

## 2. కాగితాన్ని మడచి మాస్క్ (ముక్కు, మూతి ముసుగు) తయారు చేయుట.





### నా కృత్యం:

పెద్దవారి సహాయంతో గుడ్డ మాస్క్ ఎలా తయారు చేయబడునో, దానిని ఎందుకోసం ఉపయోగించాలో తెలుసుకోండి.


- పై కృత్యంలో సాధారణ మాస్క్ ఇవ్వబడింది. మాస్క్ అనగా ఏమిటి? మాస్క్ రకాల గురించి సంక్షిప్తంగా వివరించండి. మాస్క్ ఉపయోగించటం వలన లాభాల గురించి వివరించండి.
- సాధ్యమైనచో వివిధ రకాల మాస్క్ చిత్రాలు లేక ప్రత్యక్షంగా మాస్క్‌లను చూపించండి.

## 3. కాగితాన్ని మడచి సీతాకోక చిలుక తయారు చేయుట.









**చేసి చూడండి.**

తోటలో ఎగిరే రంగురంగుల సీతాకోకచిలుకలు అందరికి ఇష్టం. వాటిని ముట్టుకోవాలని అనిపిస్తుంది. కాని అవి చాలా సున్నితంగా ఉంటాయి. వాటిని పట్టుకుంటే వాటి రెక్కలు విరిగిపోతాయి. కాబట్టి వాటికి హాని కలిగించకుండా మనం రంగుకాగితాలతో సీతాకోక చిలుకను తయారు చేసుకుందాం.

**ఇలా చేయండి:**

1) మాసపత్రికలు, వార్తాపత్రికలలో చాల రంగు కాగితాలు ఉంటాయి. వాటిని సేకరించండి.
2) దారం, బంక, స్కెచ్‌పెన్‌లు తీసుకోండి.
3) మీరు సేకరించిన రంగుకాగితాలనుంచి ఒకే ఎత్తుగల ఒక దీర్ఘచతురస్రము, ఒక చతురస్రముగా కాగితాన్ని కత్తిరించండి.
4) ఆకృతిలో చూపిన విధంగా రెండు కాగితాలను విసనకర్రలాగా చిన్నచిన్న మడతలు వేయండి. వాటిని అదిమి ఉంచండి.
5) రెండు రకాల మడచిన కాగితాల మధ్యభాగాన్ని అదిమిపట్టి దారంతో ఒకేచోట కట్టండి.
6) ఒక మందమైన రంగుకాగితంపై సీతాకోకచిలుక మధ్యభాగపు శరీర ఆకృతిని గీసి కత్తిరించండి.
7) ఈ ఆకృతిని దారంతో కట్టిన మడతల మధ్యభాగానికి అతికించండి.
8) రెండు రకాల మడతలను కొంచెం వెడల్పు చేయండి. మనకు కావలిసిన సీతాకోకచిలుక తయారైంది.

**నా కృత్యం:**

తరగతిగది అలంకరణ కొరకు రంగుకాగితాలను సేకరించి చిన్న, పెద్ద సీతాకోకచిలుకలను తయారు చేయండి.

- దీర్ఘచతురస్రము, చతురస్రము కత్తిరించుటకు సహాయపడండి.

# 3. కౌశల్యాధారిత ఉపక్రమాలు

## 1. దళసరి అట్ట (కార్డ్‌షీట్)తో ఆకాశదివ్వె తయారు చేయుట.




## నా కృత్యం:

(1) ఇలా చిన్నచిన్న ఆకాశదివ్వెలు తయారు చేసి అలంకరించండి.



(2) కింది వస్తువులలో మీకు నచ్చిన ఏదైనా ఒక వస్తువును తయారు చేయండి.










◆ నచ్చిన వస్తువులు ఏవి? ఎందుకు? అని అడిగి తెలుసుకోండి.

## 2. కొబ్బరి చిప్పలతో ఒక వస్తువు తయారు చేయుట.

కొబ్బరికాయను తెచ్చారు
చక్కగ పగులగొట్టారు
కొబ్బరి తురిమి తీశారు
చిప్పలు చెత్తలో విసిరారు
అటుగా వచ్చిన చింటు-పింటు
ఏడ్చే చిప్పలు చూశారు
ఆశ్చర్యంలో మునిగారు
'ఏమయ్యింద'ని అడిగారు.
'ఏమని అందుము మనుషులను
కొబ్బరి మొత్తం కోరేస్తారు.
అక్కరమాతో తీరగనే
చెత్తలో విసిరి కొడతారు.
చింటు-పింటు ఇద్దరును
ఆలోచనలో పడ్డారు.
చింటుకు తట్టిన యోచనను
పింటులో ఇట్లు చెప్పాడు.

'నిన్ననే వచ్చెను మా అన్న
అతని వద్దకు వెళ్ళెదము
చక్కని వస్తువు చేయుటను
అన్న దగ్గర నేర్చెదము.'
సైసై అంటూ అందరునూ
అన్న వద్దకు వెళ్ళారు
అన్న చెప్పిన మాటవిని
పాలిష్ పేపరు తెచ్చారు.
నున్నగ చిప్పలు రుద్దారు
దళసరి గాజు, సెల్లో టేపు రీలును
చిప్పల కడుగున అంటించారు.
స్టాండు లాగను చేసేశారు.
రంగు కాగితం ఉన్నిదారములు
బొట్టు బిళ్ళలు పూసలతోను
చిప్పల నలంకరించారు.
మెరిసే గిన్నెలు చేశారు.








# 4. ఐచ్ఛిక ఉపక్రమాలు

## 1. క్షేత్రం: ఆహారం

### 1.1 పెరటి తోటపని





పెరటితోట ఇంకా ఏ విధంగా తయారు చేస్తారో చూద్దాం.

**పెరటితోట:**

ఇంటి చుట్టుప్రక్కల ఏ బహిరంగ ప్రదేశం ఉంటుందో ఆ స్థలంలో కాయగూరలు పండిస్తారు. దానిని పెరటితోట అంటారు. దానిలో కొత్తిమీర, ముల్లంగి, మిరపకాయలు, మెంతి, వంకాయలు, దొండకాయలు, బీరకాయలు, కాకరకాయలు, బెండకాయలు, గోరుచిక్కుడు, అల్లం, వాము మొదలగు మొక్కలను పెంచుతారు. కాయగూరలు పెంచుతున్నపుడు అందుబాటులో ఉన్న స్థలాన్నిబట్టి తోట నిర్మాణం చేయబడుతుంది. అందుకోసం మడులు తయారుచేయవలసి వస్తుంది. చదునైన మడులు, సాలు మడులు, పరుపు మడులు వంటి మడులను ఏర్పరస్తారు.

**నా కృత్యం:**

(1) ఖాళీ డబ్బాలు, కొబ్బరి చిప్పలు, కాగితపు గిన్నెలలో మొక్కలను పెంచండి.

(2) మీకు నచ్చిన కాయగూరల జాబితా తయారు చేయండి.

◆ కాయగూరల సాగుకోసం వేరువేరు రకాల మడులు తయారు చేయవలసి వస్తుంది. వాటి గురించి తెలపండి.

## నా కృత్యం:

ఆటాడుదాం పద.

ఈ పట్టికలో దాగిన కాయగూరల పేర్లు వెతకండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ము | బీ | ర | కా | య | చి |
| వం | ల్లం | ము | క | బెం | క్కు |
| కా | వా | గి | ర | డ | డు |
| య | దొం | డ | కా | య | లు |
| మి | ర | ప | కా | య | లు |

............................................ ............................................

............................................ ............................................

............................................ ............................................

............................................ ............................................





చిత్రపఠనం

- పరిసరాలలోని ఏదేని ఒక పెరటితోటను సందర్శించి తోట నిర్మాణాన్ని అర్థం చేసుకోండి.

## 1.2 కుండీలో మొక్కల పెంపకం



**కుండీలో మొక్కల పెంపకం గురించిన ప్రాథమిక వివరాలు తీసుకొనుట.**

కుండీల ఆకారాన్నిబట్టి మొక్కలను పెంచవలసి వస్తుంది. కుండీలలో లిల్లీ, డెలియా, బంతి, చామంతి, గులాబి, ఆస్టర్ (గవంతం), మందారం, మల్లె మొదలగు పూలమొక్కలను పెంచవచ్చును. పూలమొక్కల సాగుకు ముందు ఎరువుతో కలిపిన మట్టిని కుండీలలో నింపవలసి వస్తుంది.

మొక్కల పెరుగుదలకు సూక్ష్మ ఆహారపదార్థాలను అందించే మిశ్రమమే ఎరువు. ఎరువులు రెండు రకాలుగా ఉంటాయి.

(1) సేంద్రియ ఎరువు

(2) రసాయనిక ఎరువు



**కుండీలోని మొక్కలకు నీరు పోయుట.**

కుండీలో మొక్కను నాటిన వెంటనే నీరు పోయవలసి వస్తుంది. తరువాత ఆ కుండీని నీడలో పెట్టవలసి ఉంటుంది. మొక్క మోసులెత్తిన తరువాత ఎండలో పెట్టండి.

కుండీలోని మొక్కలకు జాడీతో నీరు పోయండి. కుండీ ఆకారాన్ని బట్టి నీరు పోయండి. నీరు ఎక్కువ అయినచో మొక్కవేర్లు కుళ్ళుతాయి. కుండీలోని మట్టి పొడిబారినపుడు మొక్కకు నీరు పోయండి.



మొక్కను నాటుటకు మట్టి, సిమెంటుతో తయారు చేసిన కుండీలను ఉపయోగిస్తారు. మట్టితో తయారు చేసిన కుండీలు మొక్కలు పెరగటానికి అనువుగా ఉంటాయి. కుండీ అడుగు భాగంలో రంధ్రాలు అవసరమవుతాయి. వీటివలన మొక్కకు ఎక్కువైన నీరు కారిపోతుంది. మొక్క వేర్లకు గాలి సరఫరా అవుతుంది. కుండీల బయటిభాగాన్ని సంవత్సరానికి ఒకసారి అయినా శుభ్రం చేయాలి.

- పరిసరాలలోని ఏదేని తోటను సందర్శించి కుండీల వివరాలను తెలుసుకోండి.

## 1.3 పండ్ల ప్రక్రియ

### పండ్ల మొక్కల వివరాలు

పండ్ల మొక్కలు ఆకారంలో చిన్నవిగా, పెద్దవిగా ఉంటాయి. మామిడి, పనస, నేరేడు చెట్లు పెద్దగా ఉంటాయి. అరటి, బొప్పాయి, సపోటా చెట్లు మధ్యరకంగా ఉంటాయి. ద్రాక్షపండ్లు తీగ చెట్లకు కాస్తాయి.

**అరటి** బోదె లేదా కాండము పెళుసుగా, మెత్తగా, మందంగా ఉంటుంది. కాండము రంగు పచ్చగా ఉంటుంది. ఆకులు పొడవుగా, వెడల్పుగా ఉంటాయి. అరటిగెల రావటానికి ముందు అరటి పువ్వు పూస్తుంది. తరువాత క్రమంగా పండ్లు కాస్తాయి.



అరటి

**మామిడి** పండు అందరికి ఇష్టమైన పండు. దాని కాండము మందంగా, కఠినంగా, గోదుమ నలుపు రంగులో ఉంటుంది. ఆకులు ముదురు ఆకుపచ్చరంగులో ఉంటాయి. మామిడికి నిర్దిష్టమైన కాలంలో పూత వస్తుంది. పూతనుంచి మామిడి పిందెలు పుట్టి పూర్తిగా ఎదిగి కాయలౌతాయి తరువాత మామిడి పండ్లు తయారౌతాయి. మామిడిపండ్లనుంచి చాలా తినుబండారాలను తయారు చేస్తారు.



మామిడి

**సపోటా** కాండము గోధుమరంగులోఉండి దృఢంగా ఉంటుంది. ఆకులు లేత ఆకుపచ్చ రంగులో ఉంటాయి. ఆకారంలో మధ్యమంగా ఉంటాయి. పూవులు తెలుపురంగులో ఉంటాయి. పండ్లు ముదురు గోధుమరంగులో దీర్ఘగోళాకారంలో లేక గోళాకారంలో ఉంటాయి.పండు మధ్యభాగంలో నల్లని రంగుగల విత్తులు ఉంటాయి. ఈ పండ్లను తినుటకు లేక చాలా రకాల ఆహారపదార్థాలు తయారు చేయుటకు ఉపయోగిస్తారు.



సపోటా

### నా కృత్యం:

మామిడి, అరటి, సపోటా పండ్ల చిత్రాలను గీసి రంగులు వేయండి.

- విద్యార్థులను పరిసరాలలోని పండ్లతోటను సందర్శించి వివిధ పండ్ల చెట్లను పరిశీలించి వివరాలను సేకరించమని చెప్పండి. బాగుగాపండిన అన్నిరకాల పండ్లను శుభ్రంగా కడిగిన తరువాతనే తినవలెనని చెప్పండి.

## 1.4 చేపల పెంపకం



**చేపలు పట్టుట గురించి ప్రాథమిక వివరాలు తెలుసుకొనుట.**

### చేపలు ఎలా పడతారు?

చేపలు మానవులకు పౌష్టిక ఆహారంగా ఉపయోగించబడతాయి.

పెద్ద చేపలు సముద్రాలు, నదులు, పెద్ద చెరువులలో ఉంటాయి. చిన్న చేపలు పాయలు, చెరువులు, కాలువల్లో లభిస్తాయి. వాటిని పట్టుట అనగా చేపలు పట్టుట.



### చేపలు పట్టడం ఎలా చేస్తారు?

చేపలు పట్టడానికి అనేక పద్ధతులు ఉన్నాయి. సముద్రం, పెద్ద నదులలో చాలా పెద్ద చేపలు ఉంటాయి. వాటిని పట్టుకోవడానికి యాంత్రిక సాధనాలు, వివిధరకాల వలలు ఉపయోగిస్తారు. వాటి గురించి మనం రాబోవు తరగతిలో నేర్చుకొందాం.

చేపలు పట్టుటలోని సులభమైన మరియు ప్రాథమిక పద్ధతులను గురించి మనం తెలుసుకొందాం.



(1) **నీటిలో నిలబడి చేపలు పట్టుట**

ఈ పద్ధతిలో లోతులేని నీటిలో నిలబడి చిన్నచిన్న చేపలను పట్టవచ్చును. నీరు కొంచెం లోతుగా ఉంటే అందులో మునకవేసి కొంతమంది చేపలు పడుతారు. చిన్న చేపలను చేతులతోనే పడుతారు..

(2) **బల్లెంతో చేపలు పట్టుట**


చేతిలో బల్లెం తీసుకొని చేపలకు గాయం చేయును.



(3) **గాలంతో చేపలు పట్టుట**

'గాలం' అనునది చేపలు పట్టుటకు ఉపయోగించు సాధారణమైన, చాల ఉపయోగకరమైన సాధనం. దాని ఆకారం ఇంగ్లీషు అక్షరం 'J' మాదిరిగా ఉంటుంది. దాని ఒక చివర సూదివలె మొనదేలి


ఉంటుంది. ఆ మొనకు చేపలకు ఇష్టమైన ఆహారాన్ని గుచ్చుతారు. రెండవ చివర దారం కడతారు. ఆ దారానికి మధ్యలో నీటిలో తేలియాడు వస్తువు కట్టబడి ఉంటుంది. గాలం నీటిలో వేసిన వెంటనే గాలానికి కట్టబడిన ఆహారాన్ని తినే ప్రయత్నం చేస్తుంది చేప. అప్పుడు ఆ తేలియాడు వస్తువు కదులుతుంది. గాలాన్ని పట్టుకొన్న మనిషి ఒక్క ఉదుటున కర్రను పైకి లేపుతాడు. గాలం చేపనోటికి గుచ్చుకొని ఉంటుంది. గాలాన్ని చేపనోటినుంచి తప్పించి చేపను బుట్టలో వేస్తారు. మళ్ళీ గాలానికి ఆహారాన్ని గుచ్చి నీటిలో వేస్తారు. ఈ విధంగా గాలంతో చేపలు పడతారు.



చేపలు పట్టే గాలం

## (4) బోను సహాయంతో చేపలు పట్టుట

సన్నని వెదురు బద్దలనుపయోగించి ఈ బోను తయారు చేయబడును. దాని ఆకారం మృదంగం వలె ఉంటుంది. దాని లోపలి భాగంలో చేపలకోసం ఆహారం ఉంచబడుతుంది. లోపలి వైపు వెదురుతో చేసిన మొనదేలిన పుల్లలు అమర్చబడి ఉంటాయి. అందువలన లోపలికి వచ్చిన చేపలు బయటికి వెళ్ళలేవు. అవి లోపలనే ఇరుక్కుంటాయి. ఈ నాలుగు చేపలు పట్టడానికి ఉపయోగించే సులభమైన ప్రాథమిక పద్ధతులు. నదీ తీరంలో ఉండే ప్రజలకు వీటి గురించి తెలిసి ఉంటాయి.



సన్నటి వెదురు బద్దలతో చేసిన బోను

## నా కృత్యం:

(1) చేపలు పట్టుటకు ఉపయోగించే గాలం నమూనాను తయారు చేయండి.

(2) చేపలు పట్టుటకు ఉపయోగించే వెదురుబోను చిత్రాన్ని గీయండి.

(3) సాధ్యమైనచో పెద్దవారిని తోడు తీసుకొని ప్రత్యక్షంగా చేపలు పట్టడాన్ని చూడండి.

◆ పరిసరాలలోని చేపల బజారును సందర్శించి వివిధ చేపలను పరిశీలించి వివరాలు సేకరించమని చెప్పండి.

# 2. క్షేత్రం: వస్త్రాలు

## 2.1 వస్త్రోత్పత్తి

**అంశం1: కదురు, తాళ్ళు ప్రత్యక్షంగా చేపట్టటం.**



**నేను కదురును మాట్లాడుతున్నా.....**

పిల్లలూ! నన్ను చూశారా? నేను కదురును... ఏమంటారు? మాకు కదురు ఎలా ఉంటుందో తెలియదు! అని అంటున్నారా అరె, అందుకే నన్ను మీకు పరిచయం చేసుకుంటున్నా... నేను కదురును.

ప్రత్తినుంచి బట్ట తయారవుతుందని మీకు తెలుసు. కాని బట్ట తయారగుటకు ముందుగా ప్రత్తిని దారంగా మలచవలసి వస్తుంది. ప్రత్తినుంచి దారం తీసే కృత్యాన్ని 'నూలు పోగులు వడకడం' అంటారు తెలుసా! ఈ నూలు వడికే మొట్టమొదటి సాధనం 'కదురు'. అది నేనే.



ఏమన్నారు? ఈ పనిని యంత్రాలు చేస్తాయా? అనా? మీరన్నది నిజమే. కాని యంత్రం కనుగొనే వరకు ఈ పని నా సహాయంతోనే చేయబడేది. తరువాత చరఖా (రాట్నం) కనుగొనబడింది. కదురు మరియు చరఖాల సహాయంతో ఇంటింటా నూలు వడకడం చేయబడేది. తరువాత చేతిమగ్గంపై బట్ట నేయబడేది. నేటికి కొన్ని ఇండ్లల్లో ఈ పని చేయబడుతుంది.

పిల్లలూ, నేను యంత్రాన్ని కాదు. నా నిర్మాణం చాల సులభమైనది. దండం మరియు చక్రం అను రెండు భాగాలు మాత్రమే ఉంటాయి. నా దండం ఉక్కుతో చేయబడినదై ఉంటుంది. దాని మందం సాధారణంగా అగరుబత్తి (సాంబ్రాణి కడ్డీ) అంత ఉంటుంది. పొడవు 18 సెం.మీ. ఉంటుంది. దండం పై చివరిభాగం చదును(చప్టా)గా ఉంటుంది. దానికి ఒక రంధ్రం ఉంటుంది. ఈ రంధ్రాన్ని ముక్కు అని అంటారు. దండం కింది వైపు సుమారు ఒక అంగుళం పైకి ఇత్తడి చక్రం అమర్చబడి ఉంటుంది. నా

- ప్రత్యక్షంగా కదురు లేక కదురు చిత్రం చూపి పరిశీలించమని చెప్పండి.
- నూలుపోగులు వడకడం గురించి వివరాలు తెలుపండి.

కింది చివర మొనదేలి ఉంటుంది. దానిని 'అణి' అంటారు.

కదురును నేను ఇలా ఉంటాను!

ఏమన్నారు? దారం తీయుటకు ప్రత్తి అవసరమవుతుంది. అది ఎక్కడ ఉంటుందనా? శభాష్! మీరు చాల తెలివైన వారు! గత సంవత్సరం మీరు ప్రత్తిని శుభ్రపరిచారు కదా? దానిని పేని దానితో మందమైన వత్తుల వంటి 6/7 అంగుళాల పొడవుగల తాలికలు తయారు చేస్తారు. ఆ తాలికలు అనగా 'తాళ్ళు'.

తాడు మరియు నేను అంటే కలిపి కదురు, ఇరువురము కలిసి నూలుపోగులు తీస్తాము. ఏమంటారు! మీరు మమ్ములను తాకవచ్చంటారా? తప్పకుండా చూడండి...


కాని చూస్తున్నప్పుడు పొడవును కొలచి చూడండి. చక్రం ఆకారం ఎంత ఉందో చూడండి. తాడు ఎంత మందంగా ఉందో అదీ చూడండి. నా మొనదేలిన కిందిభాగం ఎవరికి గుచ్చుకోకుండా జాగ్రత్త పడండి.

నన్ను త్రిప్పి కూడా చూడండి.

నూలుపోగులను ఎలా తీయవచ్చునో మనం వచ్చే సంవత్సరం అనగా నాలుగవ తరగతిలో నేర్చుకొందాం.



తాళ్ళు



## నా కృత్యం:

నేర్చుకోండి / కంఠస్థం చేయండి.

(1) గిరగిర తిరుగును కదురు
గమ్మత్తు చూద్దాం పదాపదా
తిరుగుతు తిరుగుతు పోగుతీయును
తాడుతోబాటు బిరాబిరా

(2) పొడవైన మందంగల గుండ్రని కర్ర మరియు దళసరి అట్ట (పుట్ట) వీని సహాయంతో కదురు నమూనాను తయారు చేయండి.


◆ ప్రత్యక్షంగా కదురు లేక కదురు చిత్రం చూపించి పరిశీలించమని చెప్పండి. ◆ నూలు వడకడానికి సంబంధించిన వివరాలు తెలుపండి.

## 2.2 ప్రాథమిక కుట్టుపని

### సూదిలో దారం గుచ్చటం.

సూది – దారం ఆట ఆడుదాము





**ఈ ఆట ఆడటం వలన ఏం జరుగుతుంది?**

1. కళ్ళకుగల శక్తి పెరుగుతుంది.
2. కళ్ళు మరియు చేయిని సమన్వయం చేయబడును.
3. సులభమైన కుట్టుపని చేయగలుతాము.
4. ఒకరికొకరు సహాయం చేసుకుంటూ పనులు చేయగలుగుతాము.


**ఆటలు ఆడుతున్నపుడు కింది జాగ్రత్తలు తీసుకోండి.**

1. సూదిని ఒకరికొకరు గుచ్చుకోకండి.
2. ఆట ముగిసిన తరువాత దారం గుచ్చిన సూదులను (డబ్బాలో లేక కాగితానికి గుచ్చి) సరిగా ఉంచండి.

### నా కృత్యం:

1 రోజుకొకసారి సూదిలో దారం గుచ్చండి.

2. కుట్టుపని చేసే వ్యక్తులనుంచి రకరకాల బట్టల ముక్కలను సేకరించి కోలాజ్ పుస్తకంలో అంటించండి.





- ప్రత్యక్షంగా కదురు లేక కదురు చిత్రం చూపించి పరిశీలించమని చెప్పండి.
- కుట్టుపని గురించిన వివరాలు తెలియజేయండి.

## 2.3 బొమ్మల పని

మీకు ముసుగుబొమ్మ (ముఖానికి మాస్క్) వేసుకోటం నచ్చుతుంది కదా?

పుట్టిన రోజు, హోళీ, రంగులపంచమి వంటి సందర్భాలలో మీరు ముసుగుబొమ్మలు వేసుకొని ఆనందిస్తారు కదా. ఈ ముసుగుబొమ్మలు అమ్ముతారు. కానీ ఇప్పుడు మనమే ముసుగు-బొమ్మలు తయారు చేయటం నేర్చుకొందాం.


వస్తువులు: పెద్ద ఆకారం గల (మీ తలకాయంత ఆకారం) పేపర్ డిష్, మందంగల సూది, మందమైన దారం, కత్తెర, ఎరుపు మరియు నలుపు స్కెచ్ పెన్, బంక, తెల్లని మరియు పసుపురంగు గల సాధారణ కాగితాలు, జంతువులు, పక్షులు, పూవులు, పండ్లు మొదలగు వాని చిత్రములు.

ఇలా చేయండి:

1. పేపర్ డిష్ బయటివైపు ఎరుపు, నలుపు స్కెచ్ పెన్నులను ఉపయోగించి కండ్లు, ముక్కు, చెవులు, పెదవులు మొదలగు వాటికి రంగులు వేయండి.
2. జంతువులు, పక్షులు, పూవులు, పండ్లు మొదలగు చిత్రాలను నచ్చిన విధంగా గీయండి. ప్రతి చిత్రంలో కళ్ళ ఆకారాన్ని తప్పకుండా కత్తిరించి రంధ్రాలు చేయండి.
3. పేపర్ డిష్ రెండువైపుల చెవుల దగ్గర రంధ్రాలు చేయండి. వాటినుంచి దారాలు తీయండి.
4. తలకు సరిపోవునంత మరియు ముడివేయగలిగేంత పొడవైన దారం ఉండాలి.
5. ముసుగు బొమ్మ ముఖంపై పెట్టి తలవెనుక ముడి వేయండి.






### నా కృత్యం:

రకరకాల ఆకారాల ముసుగుబొమ్మలు తయారు చేయండి.

- ప్రత్యక్షంగా ఒక ముసుగుబొమ్మను తయారు చేసి లేక ముసుగుబొమ్మ చిత్రం చూపించి ముసుగుబొమ్మను తయారు చేయమనండి.
- ఈ పుటలోని చిత్రాలు కూడా విద్యార్థులు స్వయంగా తయారు చేసినవే.

## 2.4 నారతో అల్లిక

**జనపనారతో, కొబ్బరినారతో తయారు చేసిన వస్తువుల పేర్లు, వాటి ఉపయోగాలు రాయుట.**



చిత్రంలో మీకు ఏమి కనిపిస్తుంది?

....................................................

....................................................

....................................................

**ఉపయోగాలు**

....................................................

....................................................

....................................................



చిత్రంలో మీకు ఏమి కనిపిస్తుంది?

....................................................

....................................................


....................................................

**ఉపయోగాలు**

....................................................

....................................................

....................................................



చిత్రంలో మీకు ఏమి కనిపిస్తుంది?

....................................................

....................................................

....................................................

**ఉపయోగాలు**

....................................................

....................................................

....................................................



చిత్రంలో మీకు ఏమి కనిపిస్తుంది?

....................................................

....................................................


....................................................

**ఉపయోగాలు**

....................................................

....................................................

....................................................



చిత్రంలో మీకు ఏమి కనిపిస్తుంది?

......................................................

......................................................

......................................................

ఉపయోగాలు ......................................................

......................................................

......................................................



చిత్రంలో మీకు ఏమి కనిపిస్తుంది?

......................................................

......................................................

......................................................

ఉపయోగాలు ......................................................

......................................................

......................................................

## నా కృత్యం:

1. చిత్రంలో చూపిన విధంగా వస్తువుల ఉపయోగాలను రాయండి.
2. జనపనారతో తయారు చేసిన మీ ఇంటిలోని ఒక వస్తువు చిత్రాన్ని గీయండి.

◆ అందుబాటులోనున్న వస్తువులను ప్రత్యక్షంగా చూపించండి. సాధ్యమైనచో జనపనార కేంద్రాన్ని సందర్శించే ఏర్పాటు చేయండి.

# 3. క్షేత్రం: నివాసం

## 3.1 మట్టిపని

మట్టితో పండ్లు, కాయగూరలు మొదలగు ఆకారాలను తయారు చేయుట.

మట్టి, నీరు, చెక్కపీట, మొనదేలిన వస్తువు, తట్ట (మట్టి గంప / లోహపు బుట్ట), శుభ్రతకొరకు చీపురు, గుడ్డముక్క మొదలగునవి.



**కృత్యం:**

**1. జామపండు:**

- జామపండును పరిశీలించండి. మట్టిముద్దను తీసుకోండి.
- ఒకవైపు కొంచెం సన్నని ఆకారాన్ని ఇవ్వండి.
- తొడిమవైపు లోతైన ఆకారాన్ని ఇవ్వండి. తొడిమను అతికించండి. నీటితో తడిచిన చేతితో ఆకారాన్ని సరిచేయండి.



**2. సీమరేగు పండు (ఆపిల్):**

- సీమరేగుపండును పరిశీలించండి. మట్టిముద్దను గుండ్రంగా చేయండి.
- లోతైన ఆకారం రావటానికి వేలితో నొక్కండి. తొడిమ తయారు చేసి అతికించండి.



**3. అనపకాయ (సొరకాయ):**

- అనపకాయను పరిశీలించండి. పొడవాటి ఆకారాన్ని తయారు చేయండి. దానికి అనపకాయ ఆకారాన్ని ఇవ్వండి. తొడిమను అమర్చండి.

### నా కృత్యం:

పండ్లు, కాయగూరలను పరిశీలించి వాటి ఆకారాన్ననుసరించి పండ్లు, కాయగూరలు తయారు చేయండి.

◆ అందుబాటులో నున్న వస్తువులను ప్రత్యక్షంగా చూపించండి. మట్టిపనిలోని మెళకువలను తెలియజేయండి. సాధ్యమైనచో క్షేత్రసందర్శన ఏర్పాటు చేయండి.


## 3.2 వెదురుపని, బొంగుపని



వెదురు కర్రలు, కొమ్మలనుంచి వివిధ ఆకారాలు తయారు చేయుట..

**వస్తువులు, పరికరాలు :** సమాన కొలతగల వెదురు పుల్లలు (ఉదా.,15 సెం.మీ., 10 సెం.మీ.), దారం.


**కృత్యం:**



1. సమాన కొలతగల నాలుగు వెదురు పుల్లలు తీసుకొన్నాను.
2. వాటి చివరలు చిత్రంలో చూపినట్లుగా ఒకదానిపై ఒకటి పెట్టాను.
3. వాటిని దారంతో గట్టిగా కట్టాను.

**ఏ ఆకారం తయారైందో చెప్పండి మరి!**

---



1. సమాన కొలతలు గల రెండు వెదురు పుల్లలను తీసుకొన్నాను.
2. సమాన కొలతలు గల మరొక రెండు వెదురు పుల్లలు తీసుకొన్నాను.
3. పటంలో చూపిన విధంగా ఆ పుల్లలను ఒకదానిపైఒకటి ఉంచి దారంతో గట్టిగా కట్టాను.

**ఏ ఆకారం తయారైందో చెప్పండి మరి!!**

---




1. సమాన కొలతగల మూడు పుల్లలను తీసుకొన్నాను.
2. వాటి చివరలు పటంలో చూపిన విధంగా ఒకదానిపై ఒకటి ఉంచాను.
3. వాటిని దారంతో గట్టిగా కట్టాను..

**ఏ ఆకారం తయారైందో చెప్పండి మరి!**

---

### నా కృత్యం:

వివిధ రకాల కొలతలుగల వెదురు పుల్లలను తీసుకొని వివిధ ఆకారాలను తయారు చేయండి.








◆ విద్యార్థుల వయస్సును దృష్టిలో ఉంచుకొని పదునైన వస్తువులను వాడకండి. అవసరాన్నిబట్టి మార్గదర్శనం చేయండి.

## 3.3 పూలమొక్కలు, అలంకరణ మొక్కల పెంపకం





ఏయే పూలు, మొగ్గలు, దండలు, మాలలు మొదలగునవి తయారు చేయుటకు ఉపయోగిస్తారో తెలుసుకొనుట..

**మాలికలు :** చిన్న చిన్న పూలు, వాటి మొగ్గలను సూది-దారంతో గుచ్చి 6 అంగుళాల నుంచి 12 అంగుళాల పొడవుగల గుబురు మాలలనే మాలికలు (గజరాలు) అంటాము. వీటిని స్త్రీలు, అమ్మాయిలు తలలో పెట్టుకొనుటకు తయారు చేస్తారు.





మల్లెలు, బొండుమల్లెలు, జాజిమల్లెలు, కనకాంబరాలు, బొగడ (బకుళీ), లిల్లీపువ్వులు (నిశిగంధ), సన్నజాజి పూవులను మాలికలు తయారు చేయుటకు ఉపయోగిస్తారు. బొండుమల్లెలు, జాజిమల్లెలు, విరజాజులు వంటి పూల మొగ్గలు విచ్చుకోవడం మొదలవగానే వాటిని తొడిమలతోబాటు త్రెంపి (కోసి) నీటిలో ఉంచుతారు. అందువలన మాలికలు చాలాసేపు తాజాగా ఉంటాయి..



**మాలలు (దండలు/హారాలు) :** పెద్ద ఆకారం గల గుబురు రేకుల పూలు, మామిడి, అశోక, నందివర్ధనం (తగర్) మొదలగు ఆకులను కళాత్మకంగా గుచ్చి పొడవాటి మాలలు తయారు చేయబడతాయి. వాటిని ధార్మిక కార్యక్రమాలలలో, స్వాగత, వీడ్కోలు కార్యక్రమాలలో, విగ్రహాలకు, వివాహకార్యాలు సందర్భంగా ఉపయోగిస్తారు.



బంతి, చేమంతి, లిల్లీ పువ్వులు, మల్లె, ఆస్టర్, నందివర్ధనం, కనకాంబరం వంటి పూవులను మాలలు తయారు చేయడానికి ఉపయోగిస్తారు. అటువంటి మాలలు మందంగా, పొడవుగా ఉంటాయి.







**పుష్ప గుచ్ఛాలు :** మాలలు తయారు చేయడానికి ఏ పూవులు ఉపయోగింపబడతాయో అందులోని కొన్నిపూవులు పుష్పగుచ్ఛాలు తయారు చేయడానికి ఉపయోగింపబడతాయి. అలంకరణకోసం, శుభాకాంక్షలు తెలుపడంకోసం వాటిని ఉపయోగిస్తారు. వాటిని కళాత్మకంగా కూర్పుచేసి ఉత్సవాల సమయంలో అందమైన అలంకరణగా ఉపయోగిస్తారు.

**నా కృత్యం:**

1. పూల దుకాణానికి వెళ్ళి మాలికలు, మాలలు, దండలు, తోరణాలను పరిశీలించండి.
2. చిన్న దండను తయారు చేయండి.

## ఇతర క్షేత్రాలు (రంగాలు):

### పశుపక్షుల పెంపకం

**అంశం :** ఆవులు, గేదెలు, మేకలు, కోళ్ళు మానవులకు ఉపయోగపడటం గురించి అభ్యసించుట..

**పాత్రలు:** ఆవు, గేదె, మేక, కోడి ముసుగుబొమ్మలను ధరించిన విద్యార్థులు..

**వేదిక :** తరగతి గది మధ్యలో స్థలం ఏర్పాటు చేయండి.



**సంవాదం/సంభాషణ**

కోడి గింజలను తింటుంది. (కోడి పాత్రను చేసే అమ్మాయి అభినయిస్తుంది.)

**ఆవు (ప్రవేశించి) :** ఏం కోడి అక్కా! వాకిలి తవ్వటం అయిందా?

**కోడి :** అయ్యబాబోయ్! నీవు ఇంత తొందరగా ఎలా వచ్చావు? ఆ పశువుల కాపరి ఎటుపోయాడు?

**ఆవు :** ఈ రోజు గమ్మత్తు జరిగింది తెలుసా! మన యజమాని-యజమానురాలు ఉదయమే ప్రక్క ఊరికి వెళ్ళారు కదా! వారు సాయంకాలం వరకు తిరిగిరారు. "అరె! ఈరోజు నీవు కూడా విశ్రాంతి తీసుకో". అని మేము పశువుల కాపరితో అన్నాము. మరి ఇంకేం! అతడు వెంటనే వెళ్ళి పోయాడు. మేము ఇంటికి వచ్చేసాం.

**కోడి :** అవునా? యజమాని-యజమానురాలు ఊరికి ఎందుకు వెళ్ళారో నీకు తెలుసా? మేము పెట్టిన గ్రుడ్లను బజారులో అమ్మి సంచినిండా డబ్బు తీసుకొని రావడానికి.

**ఆవు :** అంత గర్వం చూపించకు మరి! మేము కూడా చాలా ఉపయోగపడతాము అంటున్నా! మా పాలు అమ్మడంవలన చాల డబ్బు లభిస్తుంది. అంతేకాక మా పాలతో పెరుగు, వెన్న, నెయ్యి, పాలకోవ, పనీర్‌లనుంచి కూడా చాలా ఆదాయం లభిస్తుంది.

**గేదె (ప్రవేశిస్తుంది) :** ఇదిగో ఆగవమ్మా! ఊరికే గొప్పలు చెప్పుకోవద్దు! మీ కంటే మేమే ఎక్కువ పాలను ఇస్తాము. అవి త్వరగా చెడిపోవు. మా పాలనుంచి చాలా పదార్థాలు తయారు అవుతాయి. వాటికి చాలా గిరాకి ఉంటుంది. ( మేక గంతులువేస్తూ వస్తుంది)




**కోడి** : వచ్చావా తిరుగుబోతు మేక అక్కా! ఏమిటి ఎక్కడికి వెళ్ళావు తిరగడానికి?



**మేక** : కోడి అక్కా! మేము మీలాగా వాకిలి త్రవ్వలేము. మా ఆహారం మేమే వెతుక్కొని తింటాం. అందుకోసం డబ్బు ఖర్చు చేయవలసి రాదు. కాని మేము కూడా చాలా ఉపయోగపడతాము. మా పాలే గాక చివరికి మా పెంటికలు కూడా ఎరువుగా ఉపయోగపడతాయి. అవి చాలా ఆదాయన్ని సమకూరుస్తాయి.

**ఆవు** : అది నిజమే అనుకో! కాని వ్యవసాయం కోసం కోడెదూడలను, పాలకోసం పెయ్యదూడలను మేమే కదా కంటాము!

**గేదె** : ఇదిగో చూడూ! మీరు ఎంత అరచి గీపెట్టినా, మా పాలతో మీరెవ్వరు సరితూగలేరు. (ఇటు అటు చూస్తుంది) అమ్మో! ఈ కోడి ఎక్కడికి వెళ్ళింది? ఇప్పుడు పెంటకుప్పను తవ్వుతూ ఉండవచ్చు.



**కోడి** : (ఇక్కడ) ఇక్కడే ఉన్నాను నేను. ఇదిగో, ఆకాశంలో గ్రద్ద ఎగురుతూ కనిపించింది. అది నా పిల్లలను ఎత్తుకెళ్తుందని వాటిని గూటిలోనికి వెళ్ళమని చెప్పి వచ్చాను. కాని మీరు అన్నది విన్నాను తెలుసా! మొత్తానికి ఏమిటి? మనం అందరం మానవులకు చాల ఉపయోగపడతాము. వారికి డబ్బుకూడా సంపాదించి పెడతాము. మరి జగడం ఎందుకు?

**గేదె** : నిజమే మరి! ఈ కోడి చూడడానికి చిన్నగా కనిపిస్తుంది కాని మాటలు మాత్రం గొప్పగా మాట్లాడుతుంది. ఇక సాయంకాలం అయింది సరేనా! యజమాని, యజమానురాలు వచ్చే సమయం అయింది..... మన కొట్టంలో మన మన తావుల్లో ఉండి చూద్దాం పద....

(అందరు వెళ్ళిపోతారు)

## నా కృత్యం:

**1. ఈ సంభాషణ తరగతిలో లేక పాఠశాల కార్యక్రమంలో ప్రదర్శించండి.**

**2. ఆవు, గేదె, మేక, కోడి చిత్రాలను సేకరించండి.**

- పెంపుడు జంతువులు, వాటి ఉపయోగాలను తెలపండి. క్షేత్ర సందర్శనం ఏర్పాటు చేయండి.
- పై సంభాషణ నమూనా కొరకు ఇవ్వబడింది. దానిలో అవసరాన్ని బట్టి మార్పులు చేసిన అభ్యంతరం లేదు.

## 5. సమాచార సాంకేతిక విజ్ఞానం:

**అ) సంగణకాన్ని (కంప్యూటర్) సురక్షితంగా ఆన్ (ON) (చాలు) చేయుట సురక్షితంగా ఆఫ్ (OFF) (బందు) చేయుట.**

సంగణకం విద్యుత్తుతో నడిచే యంత్రం. వివిధ రకాల సంగణకాలలో రకాన్ని బట్టి ఆన్, ఆఫ్ చేయు పద్ధతిలో భేదం ఉంటుంది. దానిని అర్థం చేసుకోండి. నమూనా కోసం కింది అంచెలు ఇవ్వబడినవి.

1. సంగణకాన్ని ప్రారంభించేముందు దాని అన్ని జోడింపులను (డేటా, విద్యుత్తుసరఫరా వైర్లు) పరీక్షించండి.
2. సంగణకానికి విద్యుత్తు సరఫరా చేసే ముఖ్యమైన మీట (స్విచ్) ఆన్ చేయండి. సి.పి.యు.పైగల పవర్ (ON, OFF) బటన్ నొక్కండి.
3. మానిటర్ పవర్ ఇండికేటర్ లైట్ వెలుగుతుందా లేదా చూడండి. వెలుగకపోతే ఆన్ చేయండి.
4. బూటింగ్ ప్రక్రియ నడుస్తున్నపుడు స్క్రీన్‌పై (తెర) ఏ మార్పులు సంభవిస్తాయో గమనించండి. ప్రారంభపు డెస్క్‌టాప్ వచ్చేంతవరకు ఆగండి.




## సురక్షా (రక్షణ) మార్గం:











### నా కృత్యం:

**రంగుల సహాయంతో చిహ్నం గీసి దాని అర్థాన్ని మీ స్నేహితులకు చెప్పండి.**

- పిల్లలను జట్టుగా తయారుచేసి ప్రతి ఒక్కరికి సంగణకాన్ని సురక్షితంగా ఆన్, ఆఫ్ చేసే అంచెలు తెలిపి ప్రత్యక్షంగా వారితో చేయించండి. పరిశీలన చేయమని చెప్పండి.
- నమూనాకొరకు కొన్ని చిహ్నాలు ఇవ్వబడినవి. తరగతిలో చిహ్నాల జాబితా తయారు చేసి గోడకు తగిలించండి. చిహ్నాలను అవగతం చేయించండి.

# 1. చిత్రం



1. చిత్రము – శిల్పము
2. సంగీతము (గానం, వాదనం, నృత్యం)
3. నాటకము


## 1. చిత్రం

- మన చుట్టు ప్రక్కల రంగురంగుల పూలు, ఆకులు, చెట్లు, పక్షులు ఉంటాయి. వాటిని పరిచయం చేసుకొందాం.

  రకరకాల ఆకారాలు, రంగులు గుర్తుంచుకొనుటకు ఆ ఆకారాలను కాగితంపై గీసి చూద్దాం. అందుకొరకు రంగురంగుల సుద్దముక్కలు, రంగుపెన్సిళ్ళు, రంగులు వాడవచ్చును.

- రకరకాల రేఖలు, వేరువేరు ఆకారాలను గీద్దాం. గుర్తుతెచ్చుకొని చిత్రాలు గీద్దాం. నచ్చిన చిత్రం గీద్దాం. రేఖలు, ఆకారాల సహాయంతో నగిషీలను గీద్దాం. అక్షరాలు అందంగా రాయటం అలవాటవ్వటం కోసం రేఖలు, ఆకారాల సాధన చేద్దాం.

# రేఖా చిత్రములు



## రేఖాచిత్రములు అనగా రేఖలతో చిత్రములు గీయుట


### రేఖ

రండి రండి రారండి
రేఖలు గీద్దాం పదండి
నిలువు రేఖలు, అడ్డురేఖలు,
ఏటవాలూ రేఖలు గీద్దాం
గీతలు గీయుట నేర్చినచో
ఆకారాలు గీయగలం
బొమ్మలు చక్కవేయగలం.

మనకు మంచి మంచి చిత్రాలను గీయాలని అనిపిస్తుంది కదా? మరి మొట్టమొదట రేఖలు గీయటం నేర్చుకొందాం. రేఖను గీత అని కూడా అంటారు. రెండవ తరగతిలో ఉన్నప్పుడు మనం రేఖలు గీయడం నేర్చుకొన్నాం. ఇప్పుడు ఇంకా ఎక్కువ సాధన చేద్దాం. రేఖలు బాగా గీయడం నేర్చుకొంటే మంచి చిత్రాలు గీయవచ్చును.


### నా కృత్యం:

పై విధంగా రకరకాల రేఖలను గీసి ఆకృతులను తయారు చేయండి.



- నచ్చిన విధంగా రేఖలు, ఆకారాలను గీయమని చెప్పండి, రేఖలను సాధన చేయటం కోసం పెన్సిలు, స్కెచ్‌పెన్, మార్కర్‌పెన్, రంగుల సుద్దముక్కలు, రంగు పెన్సిళ్లు ఉపయోగించవచ్చును.

## ఆకారాలు




రేఖ(గీత)లతో ఆకారాలు తయారవుతాయి. మనం త్రిభుజం, చతుర్భుజం, వలయం ఆకారాలను గీద్దాం.


ఒక గీత అడ్డంగా
రెండు గీతలు వాలుగా
గీసిన ఏర్పడేదేది?
అవును, నేనే ఆ త్రిభుజాన్ని
ఇంటి కప్పు ఆకారం త్రిభుజం
కొండ శిఖర ఆకారం త్రిభుజం
ఇంకా కొన్ని చెప్పండి
వేటిలో దాగి ఉందో ఈ త్రిభుజం?

సగం సగం చపాతీ ముక్కలు రెండు
కలిపితే ఏర్పడేదేది?
అవును, నేనే ఆ వలయాన్ని
గాజు ఆకారం వలయం.
బండి చక్రం ఆకారం వలయం
ఇంకా కొన్ని చెప్పండి
వేటిలో దాగి ఉందో ఈ వలయం.

రెండు గీతలు నిలువుగా
రెండు గీతలు అడ్డంగా
గీసిన ఏర్పడేదేది?
అవును, నేనే ఆ చతుర్భుజాన్ని
చేతి రుమాలు ఆకారం చతుర్భుజం
ఇంట్లోని టి.వి. ఆకారం చతుర్భుజం
మరకొన్ని చెప్పండి
వేటిలో దాగి ఉందో ఈ చతుర్భుజం.



# స్మరణ చిత్రం



## గుర్తు చేసుకొని చిత్రం గీద్దాం

చెట్టు, సూర్యుడు, ఇల్లు, రైలుబండి
సీతాకోక చిలక, గాలిపటము, మేఘం లేక పక్షి,
జంతువులు మొదలగునవి.

## గుర్తుంచుకొందాం

1. మనం మంచి చిత్రం గీయగలము.
2. మన చిత్రం తప్పుగా ఉందని అనుకోవద్దు.
3. మన చిత్రం మనదిగా ఉంటుంది.
4. చిత్రం గీస్తున్నపుడు చాలా ఆనందం కలుగుతుంది.





- నచ్చిన దానిని గుర్తు తెచ్చుకొని దానికి భిన్నంగా ఉండే చిత్రాన్ని గీయమని చెప్పండి. పిల్లలు వేరే చిత్రాన్ని చూచి అనుకరించి గీయకుండా చూడండి. చిత్రంలో తప్పులు వెతకకండి. ఎందుకంటె ఆ చిత్రం వారి సొంతం కల్పన. చిత్రంలోని భావాన్ని గుర్తుంచండి.



## ఊహాచిత్రం

మన సొంత ఊహతో ఏదేని చిత్రాన్ని గీద్దాం.
నా బొమ్మ, దేవకన్య, చాక్లెట్, బంగ్లా, ఇంద్రధనుస్సు, నా పుట్టిన రోజు కేక్ మొదలగునవి.

- ★ చిత్రాన్ని చూచి అందరు చిత్రాన్ని గీస్తారు. చిత్రాన్ని మనసులో ఊహించి గీయడం ఎప్పుడైనా ఉత్తమమే.
- ★ మన మనసులో ఊహించుకొని ఇతరులకంటె భిన్నమైన చిత్రాన్ని కాగితంపై గీద్దాం.
- ★ చిత్రం తప్పుగా ఉందని భావించకండి.
- ★ స్వయంగా చిత్రం గీయడంలోని ఆనందం చాలా ప్రత్యేకంగా ఉంటుంది.


### నా కృత్యం:

ఏదేని ఊహాత్మక చిత్రం గీయండి.



- ◆ ఊహతో దీనికి భిన్నమైన చిత్రాన్ని గీయమని చెప్పండి. ఊహ (కల్పన) అనగా ఏమిటో వివరించి చెప్పండి. ఊహా చిత్రం అనగా సొంతగా ఊహించి గీసిన ప్రత్యేక చిత్రం. అనుకరణకాదని చెప్పండి.
- ◆ చిత్రంలో తప్పులు వెదకకండి ఎందుకంటే ఆ చిత్రం చిత్రించినవారి కల్పన. కాబట్టి చిత్రంలోని భావాన్ని గుర్తించండి. పిల్లలను మెచ్చుకోండి.

# నగిషీ పని







**రాధ :** రుచా నీ ఫ్రాక్‌పైగల నగిషీలు అబ్బా! ఎంత అందంగా ఉన్నాయో!

**రుచా :** అవును! మా అక్క తీసుకొచ్చింది.

**రాధ :** ఎంత బాగుందీ! ఇందులో ఎన్నో రకాల, సులభమైన ఆకారాలు ఉన్నాయి.

**అక్క :** ఏమిటి రాధ! ఏం మాట్లాడు కొంటున్నారు.

**రుచా :** మేము నా ఫ్రాక్‌పైగల నగిషీలు చూస్తున్నాం.

**అక్క :** నగిషీలు ఎలా తయారువుతాయో మీకు చెప్తాను. నిజంగా అది ఒక గమ్మత్తు.

**రుచా :** ఏం గమ్మత్తు అక్కా !

**అక్క :** రుమాలు, దుస్తులు, చీరలపైగల నగిషీలను మనం చూస్తూనే ఉంటాం. వాటిపైగల అన్ని ఆకులు, పూలు, వివిధ ఆకారాలు, రంగులో ఉంటాయి. మరి అటువంటి సులభమైన నగిషీలను తయారు చేయడం నేర్చుకొందాంమా మనం.

**రాధ :** అలాగే! అందుకోసం ఏయే వస్తువులు కావాలి ?

**అక్క :** రంగు కాగితం, పెన్సిల్, స్కేలు, కత్తెర మొదలైనవి.

**రుచా :** ఈ వస్తువులన్నీ నా వద్ద ఉన్నాయి. మరి చేద్దామా!

**అక్క :** ఒక రంగు కాగితంపై త్రిభుజం ఆకారాన్ని గీసి కత్తెరతో కత్తిరిద్దాం. అలా ఒకే మాదిరిగా ఉండే వేరువేరు రంగులతో ఐదు లేక ఆరు త్రిభుజాలను తీసుకొందాం. తయారైన త్రిభుజాలను మనం రకరకాలుగా అమర్చి చూద్దాం.



సునిల్ : అక్కా! మేము నీకు సాయం చేస్తాం. నేను కొన్ని త్రిభుజాలను పెట్టి చూస్తాను.

రుచా : ఆహా! భలేగా ఉందే?

రాధ : మనంకూడా వేరువేరు రకాలుగా త్రిభుజాలను పెట్టిచూద్దాం.

అక్క : ఎంత బాగా కనిపిస్తున్నాయో చూడండి. దీనినే నగిషీపని అంటారు.

రుచా : బాగుంది బాగుంది నగిషీ పని!

అక్క : త్రిభుజం మాదిరిగా వలయం, చతుర్భుజం వంటి ఆకారాలను తీసుకొని కూడా నగిషీపని చేయవచ్చు.

రాధ : అక్కా! చాలా మజాగా ఉండింది. నగిషీలు ఎలా తయారవుతాయో కూడా అర్థమయ్యింది.

రుచా : రేపు మనం మన తరగతిలో అందరికి నగిషీపని గమ్మత్తును చూపుదాం.

అక్క : మనం ఏం నేర్చుకొన్నామో దానిని ఇతరులకు కూడా నేర్పించడం చాలా మంచి పని.







## నా కృత్యం:


వివిధ ఆకారాలు తయారు చేసి నగిషీలు తయారు చేయుట.

- చిత్రంలో చూపిన విధంగా లేక దానికి భిన్నంగా మరొక ఆకారాన్ని తయారు చేసి రకరకాల నగిషీలు తయారు చేయించండి.
- అవసరమైన చోట సహాయం చేయండి. వలయం గీయడానికి, చేతి గాజు, మూత, గిన్నె వంటి ఏదేని గుండ్రని వస్తువును ఉపయోగించమనండి.

# రంగుల పరిచయం




ప్రకృతి మనకోసం వివిధ రంగులతో ఆలంకృతమై ఉన్నది. ప్రకృతిలో ఆకులు, పూవులు, చెట్లు, పక్షులు కొండలు, ఆకాశం, మేఘాలు, సీతాకోక చిలుకలు మొదలైనవెనో ఉన్నాయి. వీటన్నింటిలో మనం ఎన్నో రంగులు చూడవచ్చు. వాటిని పరిశీలించినప్పుడే మనం ఈ రంగుల్ని చూడవచ్చు.



రంగు కాగితాల మూడు వేరువేరు రంగుల వృత్తాలను ఒకే మాదిరిగా గీసి కత్తిరిద్దాం.

మూడు వృత్తాలను కలిపి పట్టుకొని కొసల నుంచి మధ్య బిందువు వరకు కత్తిరిద్దాం. ఇలా కత్తిరించిన వృత్తాలను ఒక దానిలో ఒకటి ఇరికిద్దాం. తిప్పి చూడండి ఏం గమ్మత్తు జరుగుతుందో! మరి ఎందుక ఆలస్యం? చేసి చూడండి.





ప్రకృతిలో ఎలా వివిధ రంగులు ఉంటాయో అలాగే దుస్తులు, వస్తువులు, ఆటవస్తువులు కూడా వివిధ రంగుల్లో ఉంటాయి. బుగ్గలు కూడా వేరు వేరు రంగులు కలిగి ఉంటాయి. చిత్రంలో కొన్ని బుగ్గలు ఇవ్వడం జరిగింది. వాటి రంగులను చూడండి, గుర్తించండి. మీకు తెలిసిన రంగుల జాబితా తయారు చేయండి.




◆ ప్రకృతిలో వివిధ రంగులు ఉంటాయి. దుస్తులు, వస్తువులు, ఆటవస్తువులకు కూడా వేరు వేరు రంగులు ఉంటాయి. చిత్రంలో కొన్ని బుగ్గలు ఇవ్వబడినవి. వాటి రంగులను గుర్తించమని చెప్పండి.

# ముద్రా చిత్రం (అచ్చుపని)

## అచ్చుపని చేద్దాం పద.





లత : రవి! అరె ఇటు చూడు నా చేతికున్న రంగు గోడకు అంటింది.

రవి : అవును! దీనినే అచ్చు అని అంటారు.

లత : అవునవును! ఇంకా ఎటువంటి అచ్చు అయినా వేయవచ్చును.

రవి : అవును నిజమే! కాని మనకు నీటిరంగులు (వాటర్ కలర్స్) కావాలి.

మాధవ్ : అన్నయ్య నా పుట్టినరోజున కానుకగా నాకు నీటి రంగుల సెట్, బ్రష్ ఇచ్చాడు.

రవి : నేను చెప్పినట్టుగా చేద్దాం! ఒక కాగితానికి రంగు వేద్దాం. ఎవరు వేస్తారు?

లత : నేను వేస్తాను! నాకు బ్రష్‌తో రంగు బాగా వేయటంవచ్చు.

మాధవ్ : రంగు వేసిన తరువాత ఏం చేయాలి?

రవి : ఆ రంగు ఆరేలోపు, మాధవ్ నీవు ఆ కాగితాన్ని నలిపివేయి. కాని రంగు తడిగానే ఉండాలి. నలుపుతున్నపుడు రంగులోపలే ఉండాలి.

లత : పదండి ఇప్పుడు తెరచి చూద్దాం!

రవి : ఆగండి వెంటనే తెరువకూడదు. పది నిమిషాల తరువాత తెరుద్దాం.

మాధవ్ : ఆహా!... ఎంత అందమైన చిత్రం తయారైందో.

లత : మనం ఇంకా వేరువేరు చిత్రాలు తయారు చేయవచ్చును.

అన్న : భలే! చాలా బాగా చేసారు మీరు.... దీనినే 'ముద్రాచిత్రం' లేదా అచ్చుపని అని అంటారు.

పిల్లలు : అవునా! ఇదే ముద్రాచిత్రమా.

అన్న : దీనిని మీరు నగిషీపనిలో ఉపయోగించవచ్చును. (పిల్లలందరు దీనిని నగిషీ పనిలో ఎక్కడెక్కడ ఉపయోగించగలం అనే ఆలోచనలో పడ్డారు.)







## కొంచెం గమ్మత్తు

నేహా! ఎంత అందంగా ఉన్నాయి ఈ సీసా మూతలు! ఇది రమకే మైనా ఉపయోగ పడుతుందా? అరె నిజమే! రమకు పాఠశాలలో అచ్చుపని ప్రాజెక్టుపని ఇచ్చారు అందుకోసం ఈ మూతల్ని ఉపయోగించవచ్చును. అవును నిజమే, రమతో ఈ పని చేయిస్తాను. రమ చాలా సంతోషపడుతుంది. ఏ వస్తువులు అవసరపడుతాయి! నీటిరంగులు, బ్రష్‌లు, నీళ్ళు, కాగితం, సీసామూతలు. తెల్లని కాగితం లేక రంగు కాగితం అయినా సరిపోతుంది. ప్రతి మూతయొక్క అంచులకు రంగు పూసి కాగితం పై అచ్చు గుద్దినపుడు, ఎంతో అందమైన నగిషీలు తయారు అవుతాయి. వేరువేరు ఆకారం గల ఇతర వస్తువులను (ఉదా. ఆకులు, ఉల్లిపాయలు, బెండకాయలు, దారం మొదలగునవి) కూడా ఉపయోగించవచ్చు రమ సంతోషంతో గంతులు వేస్తుంది. ఈ అచ్చుపనిని నగిషీపనిలో ఎక్కడెక్కడ ఉపయోగించగలమా అని రమ తనను తాను మరిచేపోతుంది. ఆమె చక్కని ముద్రాచిత్రం తయారుచేస్తుంది. అటువంటి ఎన్నో చిత్రాలు ఆమె చేయగలుగుతుంది. రమ, తన తరగతిలోని పిల్లలు చేసిన వివిధ చిత్రాలు చూస్తుంది. ఈ అచ్చు పనిని చేస్తున్నపుడు చాలా ఆనందం కలుగుతుంది కదా!

- వేరువేరు వస్తువులతో వివిధ రంగుల అచ్చులను వేయమని చెప్పండి.

# అతుకు చిత్రం (కొలాజ్)



**సాక్షి :** ఓయ్! సర్ ఈ రోజు అతుకుచిత్రాలను చేయాలని అన్నాడు కదా!

**రాజేశ్వరి :** అతుకు చిత్రం అంటే ఏమిటి?

**సాక్షి :** నాకు కూడా అర్థం కాలేదు!

**పూజ :** నాకు తెలుసు, నేను చెబుతాను. మనం చిత్రాలను గీస్తాము, వాటికి రంగులూవేస్తాం. మరి రంగులు వేయటానికి ఏమి ఉపయోగిస్తామో చెప్పండి?

**రాజేశ్వరి :** రంగుల సుద్దముక్కలు, స్కెచ్ పెన్నులు, రంగు పెన్సిళ్లు.

**సాక్షి :** నీటి రంగులను కూడా ఉపయోగిస్తాము కదా!

**పూజ :** మన వద్ద రంగులు లేకపోతే! ఎలా రంగులు వేయాలి?

**అజయ్ :** అవును నిజమే కదా.

**పూజ :** స్నేహితుల్లారా! రంగు వేయవచ్చు కావలసిన రంగు కాగితాన్ని వెదికి, చించి లేక కత్తిరించి మనకు కావలసినచోట, సరియైన స్థలంలో బంకతో అతికించినచో చిత్రం రంగులమయంగా కనిపిస్తుంది కదా!

**రాజేశ్వరి :** అవును నిజమే! ఇది మాకు అసలే తెలియదు. మరి అతుకు చిత్రం చేసి చూద్దామా?

**పూజ :** అవును! ఈ అతుకు చిత్రాన్నే 'కోలాజ్' అంటారు తెలుసా?

**సాక్షి :** నా దగ్గర రంగు కాగితాలు ఉన్నాయి. కాని మనం ఏయే చిత్రాలు చేయగలం?

**పూజ :** మీరు దేనిని సులభంగా చేయగలరో వాటిని మీ అభిరుచి ప్రకారం చిత్రాలు చేయవచ్చును. ఉదా: మేఘం, చెట్టు, గాలిపటం, గాలిబుడగ, సీతాకోకచిలుక, చంద్రుడు, సూర్యుడు, ఇల్లు, కాయగూరలు మొదలగునవి.



**రాజేశ్వరి :** మనం ఏయే చిత్రాలను ఈ విధంగా రంగు చిత్రాలుగా చేయవచ్చు.

**సాక్షి :** అందుకు కొత్త రంగుకాగితమే అవసర మౌతుందా?

**పూజ :** అలా ఏం కాదు! పనికిరాని మాసపత్రికలు లేక వార్తా పత్రికలోని రంగుల ప్రకటనలు, సమాచారపత్రాలను కూడా మనం ఉపయోగించవచ్చును.

**రాజేశ్వరి :** అంటే ఏమీ ఖర్చు చేయకుండ చక్కగా చేయవచ్చు.


**అజయ్ :** అయితే పదండి మరి.... ప్రతి ఒక్కరు వేరువేరుగా అతుకు చిత్రాన్ని తయారు చేద్దాం! (అందరూ ఉత్సాహంగా అతుకు (కొలాజ్) చిత్రం చేయటం మొదలు పెడతారు.)

## నా కృత్యం:

**వేరు వేరు ఆకారాల అతుకు చిత్రాలను తయారు చేసి అతికించండి.**

◆ పై సంభాషణను అర్థమగునట్లు చెప్పండి. వారి అభిరుచి ప్రకారం అతుకు చిత్రాలను తయారు చేయించండి. సులభమైన ఆకారాలను గీసి రంగుకాగితాలు చించి లేక కత్తిరించి అతికించే (కోలాజ్) పనిని చేయించండి.

# సులేఖనం (మంచి చేతిరాత)




మనం అందంగా కనిపించాలని మనకు అనిపిస్తుంది కదా? అందమైన దుస్తులు, బూట్లు, పుస్తకాల వలెనే మన అక్షరాలు కూడా బాగుండాలి.

## వీటిని మనం నేర్చుకొందాం

- సులేఖనం అనగా అందమైన అక్షరాలు.
- అందమైన అక్షరాలు రాయాలంటే గీతలు, ఆకారాలు చక్కగా గీయగలగాలి.
- రేఖలు గీయునపుడు, అక్షరాలు రాయునపుడు అవి అందంగా ఉండాలి.

మొదట పెన్సిలుతో అడ్డు సరళరేఖలు స్కేలు సహాయంతో గీసి ఆ తరువాత స్కేలును ఉపయోగించకుండా చేతితోనే ఆ పెన్సిలుతో గీసిన గీతలపై స్కెచ్‌పెన్‌తో దిద్దండి. పై విధంగా నిలువు సరళ రేఖలను, ఏటవాలు రేఖలను గీద్దాం. ఈ విధంగా గీతలు గీయటం బాగా సాధన చేద్దాం. అనగా రేఖలు అందంగా ఉంటే, రాసే అక్షరాలు కూడా అందంగా ఉంటాయి.


◆ అక్షరాలు అందంగా రాయటం చిన్నతనం నుంచి సాధన చేయడం అవసరం. పై విధంగా కొన్ని రేఖలను గీయటం సరిగా సాధన చేయించండి.



- కొన్ని ఆకారాలు ఇవ్వబడినవి. ఈ ఆకారాలపై చేతితోనే స్కెచ్‌పెన్‌తోసుకొని దిద్దుదాం.
- ఇటువంటి ఆకారాలను మనం కూడా గీసే ప్రయత్నం చేద్దాం.
- ఆకారాలు గీయడానికి గ్రాఫ్‌పేపర్ ఉపయోగిద్దాం.


**అక్షరాలు కుదురుగా, అందంగా రాయడానికి ఇవి గుర్తుంచుకొందాం.**

1. అత్యధికంగా సాధన చేసి చేతికి సరియైన పట్టు చిక్కేలాగా చేద్దాం.
2. అక్షరాలు అందంగా రాయగలుగుటకు రేఖలు, ఆకారాలను గీయడాని సరిగా సాధన చేద్దాం.
3. బాగుగా మొనదేలిన పెన్సిల్ ఉపయోగిద్దాం.
4. అక్షరాలను రెండు గీతల అను లేఖనం (కాపీ) పుస్తకంలో సాధన చేద్దాం.



- పై విధంగా మరికొన్ని ఆకారాలను గీయుటం సాధన చేయించండి.

# 2. శిల్పం







## కాగితపు పని:

కాగితం కత్తిరించుట, చించుట, నలుపుట, మడచుట, చుట్టుట, అతికించుట మనకు చాలా నచ్చుతుంది!

కాబట్టి మనం కాగితంతో మంచి మంచి వస్తువులు చేద్దాం. అందుకోసం మనకు రంగు కాగితం, కత్తెర, బంక మొదలగు వస్తువులు అవసరమవుతాయి.

### కాగితపు పూవులు చేద్దాం

- కాగితపు పట్టీ ఒకటి (20 x 2 సెం.మీ.) తీసుకోండి.
- కాగితాన్ని రెండు మడతలు వేసి పెన్సిల్‌తో గీత గీయండి.
- పట్టీ కింది వైపునుంచి గీత వరకు (చిత్రంలో చూపినట్లు) కత్తెరతో చీలికలుగా కత్తిరించండి.
- ఇప్పుడు పట్టీని గుండ్రంగా చుట్టండి, పై నుంచి కిందికి బయటి వైపుకు సున్నితంగా అదమండి.
- తయారైన పూవుకు ఆకులు, పుల్లను అమర్చండి.

ఈ విధంగా తయారైన పువ్వును గ్రీటింగ్ కార్డుపై అతికించ వచ్చును. అటువంటి వివిధ రంగుల పూవులు తయారు చేయండి.



## మట్టిపని :

మట్టిలో ఆడటం, మట్టిని సేకరించటం, జల్లించటం, నానబెట్టటం, మట్టిని పిసకటం అంటే మనకు చాలా ఇష్టం కాబట్టి మనం మట్టితో మంచి వస్తువులు తయారు చేద్దాం. అందుకోసం మనకు మట్టి, జల్లెడ, నీరు మొదలగునవి కావాల్సివస్తాయి.




















◆ ఉదాహరణ కొరకు కొన్ని మట్టి వస్తువులు ప్లాస్టిసిన్‌క్లేతో చేసిన వస్తువులు ఉదాహరణ కొరకు ఇవ్వబడినవి. విద్యార్థులను వారికి నచ్చిన విధంగా వస్తువులను తయారు చేయమని చెప్పండి.

# 3. గానం

## బాలగేయం



కిచకిచ మంటూ పిచ్చుక వచ్చెను
కుహూకుహూ మని కోకిల పాడసాగెను
తీపి మాటలతో చిలుక వచ్చెను
కావుకావుమని కాకమ్మ అరవసాగెను
పాడసాగెను, ఊగసాగెను
ఆనందంతో ఆడ సాగెను
వడివడిగా గాలి వీచెను
మేఘం నుంచి వాన కురిసెను
అందరికి ఆనందమాయెను
నెమలి నాట్యము చేయసాగెను

## సమూహగీతము











మ్యావ్ మ్యావ్ మని అంటున్నారెవరు?
పిల్లి పిల్లలే మరి ఇంకెవరు
భౌ భౌ మని అంటున్నారెవరు?
మనదే కుక్క మరి ఇంకెవరు
కిచకిచమని అరిచేదెవరు?
చెట్టుమీది కోతే మరి ఇంకెవరు
బెకబెకమని అరిచేదెవరు?
కప్ప గాక మరి ఇంకెవరు
అంబా అంబా అని అరిచేదెవరు?
ఆవు గాక మరి ఇంకెవరు

- పై బాలగేయాలను లయబద్ధంగా పాడించండి. అటువంటి ఇతర గేయాలను పాడించండి.
- గేయాలను సంగ్రహించండి.

# జానపద గేయాలు





గరగర గరగర మనే తిరగలి శబ్దంతో నాకు మెలకువ వచ్చింది. బయటకు వచ్చి చూడగా వరండాలో కూర్చొని బామ్మ ధాన్యం విసరుతోంది. ధాన్యాన్ని విసరుతూ విసరుతూ పాటలు కూడా పాడుతోంది. బామ్మది ఎంత తీయని గొంతో! నేను కిటికీ నుంచి చూస్తే ఇంకా సూర్యుడు ఉదయించ లేదు కాని పక్షుల కిలకిలారావాలు మాత్రం మొదలయ్యాయి. నేను బామ్మ వద్దకు వెళ్ళి 'బామ్మా! ఏం పాట పాడుతున్నా'వని అడిగాను. బామ్మ 'దీనిని **తిరగలిపాట** లేదా **విసుర్రాయిపాట** అంటారు' అని బామ్మ మళ్ళీపాట పాడసాగింది.



మానెడూ జొన్నలూ మహదేవుడిచ్చేను
గుప్పెడేసి జొన్నలూ తిరగట్లో బోసి
గిర గిరా తిప్పేను పిండివిసిరేను
జొన్న పిండివిసిరేను

చాటెడూ సజ్జలూ శివనాయనిచ్చేను
చారెడేసి సజ్జలూ తిరగట్లోబోసి
గిరగిరా తిప్పేను పిండివిసిరేను
సజ్జ పిండివిసిరేను.

గంపెడూ బియ్యమూ గణేశుడిచ్చేను
గుప్పిటతో బియ్యమూ తిరగట్లోబోసి
గిరగిరాతిప్పేను పిండివిసిరేను
బియ్యపూ పిండివిసిరేను.


బుట్టెడూ రాగులు పాండురంగాడు ఇచ్చేను
దోసిలితో రాగులూ తిరగట్లోబోసి
గిరగిర తిప్పేను పిండి విసిరేను
తైదు పిండివిసిరేను సంకటీవండెను

'పాటలను ఎక్కడ నేర్చుకొన్నావు బామ్మ?'' ''అరె బాబూ, ఇవి మన సంస్కృతిలోని **సంప్రదాయ జానపదగేయాలు**. మా అమ్మ విసరుతూ, దంచుతూ పాడేది. నేను అమె దగ్గరే నేర్చుకొన్నాను.'' నాకయితే ఈ జానపదగేయాలు చాలా నచ్చాయి.

కటివెడూ కందులూ కమలాక్షుడిచ్చేను
పిడికి టా కందులూ తిరగట్లోబోసి
గిరగిరాతిప్పేను పప్పువిసిరేను
ముద్దపప్పువండేను.

◆ జానపద గేయాలను ప్రదర్శించే అవకాశం కల్పించండి. ఓవీల గురించి మరిన్ని వివరాలు తెలుపండి. ఇతర స్థానిక భాషల్లోని రకరకాల జానపద గేయాలను లయబద్ధంగా, స్వరబద్ధంగా పాడించండి. ◆ జానపద గేయాలను సేకరించండి.

## స్వరాలంకారం




స రి గ మ ప ధ ని అనునవి సంగీతంలోని ఏడు స్వరాలు అని మనకు తెలుసు.

'స రి గ మ ప ధ ని' ఆరు స్వరముల ఎగుడు క్రమాన్ని 'ఆరోహణ' అంటారు.

అయితే 'స ని ధ ప మ గ రి' అను స్వరముల దిగుడు క్రమాన్ని 'అవరోహణ' అని అంటారు.

(1)

సరిగ రిగమ గమప మపధ పధని ధనిస

సానీధ నీధప ధపమ పమగ మగరి గరిస

(2)

సారిగమ రిగమప గమపధ మపధనీ పధనీసా

సానీధప నీధపమ ధపమగ పమగరి మగరిసా

(3)

సారిసారిగ రిగరిగమ గమగమప మపమపధ

పధపధనీ ధనీధనీసా

సానీసానీధ నీధనీధప ధపధపమ పమపమగ

మగమగరి గరిగరిసా

## తాళరచన




చేతితో చప్పట్లు కొడదాం

**1–2–3–4 , 1–2–3–4**

ఈ విధంగా చేతులతో చప్పట్లు కొడదాం. వీనితో బాటు అందుబాటులోనున్న వాయిద్యంపై లేక వస్తువుపై తాళం వేద్దాం.

- స్వరాలంకారాన్ని తాళ, స్వరబద్ధంగా పాడించండి. 1–2–3–4 ఈ విధంగా చేతులతో చప్పట్లు కొడతూ అందుబాటులోనున్న వాయిద్యంపై లేక వస్తువుపై తాళం వేసే ప్రత్యక్ష కృత్యాన్ని చేయించండి. గత సంవత్సరం నేర్పించిన తాళాల సాధన చేయించండి. ప్రత్యక్ష కృత్యం చేయించండి.

# 4. వాదనము










## వాదన పరిచయం

గీత ఒక మంచి బాలిక. ఎప్పుడు ప్రశాంతంగా ఉంటుంది. ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడదు. ఆడుకోదు ఎప్పుడూ ఏదో ఒకటి ఆలోచిస్తుంది. ఆమెకు ఆకుల గలగల చప్పుడు వినడం ఇష్టం. నీటి బిందువులు రాలే టపటప శబ్దం అయినా వడ్రంగి పిట్ట చెట్టు బెరడును ముక్కుతో పొడుస్తున్న టకటక శబ్దాన్ని ఆమె చెవులు రిక్కించి వినేది. ఇంట్లోని దేవుని మందిరంలోని చిన్న గంట చేసే గణగణ శబ్దం, పాఠశాల, దేవాలయంలోని గంటల యొక్క పెద్దనాదం ఎలా ఏర్పడుతుందోనని ఆమె ఆలోచించేది. వేరువేరు వస్తువులు ఒకదానిని ఇంకొకటి తాకినపుడు లేక రెండు వస్తువులు ఒకదానికొకటి కొట్టుకొనినపుడు ఒక ప్రత్యేక రకమైన శబ్దం ఎలా ఏర్పడుతుందో ఆమెకు అర్థం కాకపోయేది.

ఈ సందేహాన్ని ఆమె తన పాఠశాలలోని సంగీతం నేర్పించే ఉపాధ్యాయురాలికి చెప్పింది. ఉపాధ్యాయిని ఆమెకు బాగ అర్థం అయ్యేటట్లు ఇలా చెప్పింది. ''ఇదిగో చూడు గీతా''

- గాలి సహాయంతో వాయించే వాయిద్యాలు అనగా **సుషిర (పవన) వాయిద్యాలు.**
- తోలుతో చేసిన వాయిద్యాలు అనగా **అవనద్ధ వాయిద్యాలు.**
- తీగలు ఉండే వాయిద్యాలు అనగా **తంత్రీ వాయిద్యాలు.**
- ఘన వస్తువులను ఒకదానితో మరొకదానిని ఆఘాతించి కొడుతూ వాయించే వాయిద్యాలను **ఘన వాయిద్యాలు** అని అంటారు.




తాళాలు, డప్పు, చిరతలు, లెజీం, కోలలు, ఘంట, ట్రాంగల్, కంజిర మొదలగునవి ఈ వాయిద్యాలలోని వివిధరకాలు.



ప్రశాంతమైన నీటిలో రాయి వేసినచో ఎలా తరంగాలు తయారవుతాయో, అటులనే ధ్వని తరంగాలు ఈ వాయిద్యాల నుంచి తయారు అవుతాయి. అందువలన ఆ వాయిద్యాల శబ్దం మనకు చేరుతుంది. ఆఘాతం నుంచి శబ్దం ఏర్పడటం ఈ వాయిద్యాల విశిష్టత. ఈ వాయిద్యాలను సంగీత కచేరీలు చేయడానికి ఉపయోగిస్తారు.



వివరాలు చెబుతూ చెబుతూ ఉపాధ్యాయిని సంగీత తరగతికి తీసుకువెళ్ళింది. గది మొత్తం వాయిద్యాలతో నిండి ఉన్నది. అక్కడ అనేక రకాల వాయిద్యాలు ఆమెకు కనిపించాయి. తబలా, హార్మోనియం, డోలక్, సితార, పిల్లనగ్రోవి, తాళాలు, డప్పు, కోలలు, కంజరు, లెజిం, వయోలిన్, బాకాలు (తుతార్లు), శంఖువు, సన్నాయి, సారంగి... బాప్‌రే! ఈ వాయిద్యాల పేర్లన్ని గుర్తుంటాయా? మిత్రులారా, చిత్రంలోని వాయిద్యాలను గుర్తించి పేర్లు చెప్పండి.





◆ చిత్రంలోని వాయిద్యాలను పరిశీలించి పేర్లు చెప్పమనండి. సాధ్యమయినచో వాయిద్యాలను వాడడానికి అవకాశం కల్పించండి. అందుబాటులో ఉన్న వాయిద్యాలను పరిచయం చేయండి.

# 5. నృత్యం



## చేతి వేళ్ళ పరిచయం

1. బొటన వేలు
2. చూపుడు వేలు
3. మధ్య వేలు
4. ఉంగరపు వేలు
5. చిటికెన వేలు



1

## హస్త ముద్ర


1. పతాక ముద్ర
2. త్రిశూల ముద్ర
3. శిఖర ముద్ర
4. అంజలి ముద్ర
5. మత్స్య ముద్ర



2



3



4



5



## అభినయ గీతం

బామ్మ! బామ్మ! ఏం చేస్తున్నావ్?
వేరు శనగ వేయిస్తున్నా!
అక్క! అక్క! ఏం చేస్తున్నావ్?
వేరు శనగ ఒలుస్తున్నా
అమ్మ! అమ్మ! ఏం చేస్తున్నావ్?
వేరు శనగ దంచుతున్నా!
దంచమ్మా! దంచు దంచు
వేరు శెనగలు దంచు
బెల్లం వేసి దంచు!!
యాలకు పోడిని కలుపుదాం
పల్లీ లడ్డు చేసేద్దాం
ఆనందంగా తినేద్దాం.

◆ చేతి వేళ్ళ పేర్లను అడగండి, హస్త ముద్రలను సాధన చేయించండి. ◆ అభినయ గేయాలలో ప్రత్యక్షంగా కృత్యాన్ని కండ్లకు కట్టినట్లు ప్రదర్శించమని చెప్పండి. ఆ తరువాత ఆ కృత్యాన్ని కేవలం అభినయం చేసి చూపమనండి.



## ప్రకృతి గీతం
## అభినయ గేయం







రావమ్మారా! రావమ్మా రా!
పారిజాతపు చెట్టుక్రింద
పూలు ఏరుకొందాం!!
రావమ్మారా! రావమ్మారా!
కోకిల గొంతుతో కలపి
పాటలు పాడుకొందాం!!
రావమ్మారా! రావమ్మారా!
నీలి నీలి నెమలితోడ
నృత్యం చేద్దాం!!
రావమ్మా రా! రావమ్మారా!
కప్ప, కుందేలు తోటి
గంతులు వేద్దాం!!
రావమ్మారా! రావమ్మారా!
మామిడి చెట్టు నీడలోన
హాయిగ నిద్దుర పోదాం !!



## ప్రాథమిక కదలికలు

కింది కదలికలను వస్తువులు లేకుండా చేద్దాం.

1. అలమరలోని డబ్బా అందుకుని తీద్దాం.
2. గాలి పటం ఎగురవేద్దాం.
3. పూలమాల తయారుచేద్దాం.

## అభినయం పఠనం



మేము పాఠశాల నుంచి ఇంటికి వెళ్తున్నాం. అవి చలికాలం రోజులు. చీకటి పడసాగింది. నా మిత్రులు తమతమ ఇండ్లకు వెళ్ళిపోయారు. మా ఇల్లు దూరంగా ఉంది. నేను ఒక్కడినే వెళ్ళసాగాను. నాకు కుయ్ కుయ్ అనే శబ్దం వినిపించింది. నేను అటు ఇటు చూడ సాగాను. త్రోవ పక్కన ఒక గుంతలో ఒక చిన్న కుక్కపిల్ల పడి ఉంది. దానికి మట్టి అంటుకొని ఉంది. దానిపై నాకు జాలి వేసింది. గుంతలోకి వంగి ఆ కుక్కపిల్లను బయటకు తీసాను. అది భయంతో చలితో గజగజ వణక సాగింది. నేను దాని శరీరంపై ఉన్న మట్టిని దులిపాను. ఆ కుక్కపిల్లను తీసుకొని ఇంటికి చేరాను. అమ్మ నాకోసం ఎదురుచూస్తుంది. అమ్మ కోపగించుకొంటుందని నాకు అనిపించింది. కాని అమ్మ అన్నది ''అరె ఎంత చిన్న కుక్కపిల్ల! ముచ్చటగా ఉంది. పద మనం దీనికి పాలు పోద్దాం.'' కుక్కపిల్లకు సాసర్‌లో పాలు పోసాం. మొత్తం పాలు తాగి దాని తోకను ఆడించ సాగింది. తరువాత ఒక ఖాళీ పెట్టెను తెచ్చాం. అందులో పాత దుప్పటి పరచి ఉంచాం. పెట్టెలో పడుకోబెట్టగానే అది నిద్రపోయింది! నాకు ఆడుకోవటానికి ఒక మంచి నేస్తం దొరికింది.

- గేయంలోని వర్ణన ప్రకారం కృత్యం చేయించండి. వివిధ కృత్యాలను అభినయం ద్వారా ప్రదర్శింప జేయండి. కృత్యాలను పరిచయం చేయండి.
- ఆశయాన్ని అనుసరించి స్వరంలో హెచ్చుతగ్గులు ప్రదర్శించమని చెప్పండి. అభయ్ అభినయం ద్వారా కథ చెప్పమని ప్రోత్సహించండి.

# 6. నాటకం

## అందుబాటులో ఉన్న వస్తువుల ఉపయోగం



మన పరిసరాల నుంచి, ఇంటి నుంచి, మిత్రులు మిత్రురాండ్రనుంచి చాలా వస్తువులు సేకరించి వాటిని మనం నాటకం, నృత్యం, పాటల కోసం ఉపయోగించవచ్చును.

చెట్ల కొమ్మలు, పూవులు-ఆకులు, వార్తా పత్రికలు, అట్టలు, కర్రలు మొదలగునవి. ఎంచుకున్న కథ-సందర్భం వీటి ఆధారంగా ఇంటిలోని పెద్దలు బొమ్మ, అక్క, అన్న మొదలగువారు వేషభూషణాలకు సహాయం చేస్తారు. వార్తాపత్రికలతో టోపీలు, అట్ట కిరీటాలు, కత్తి, కర్రబల్లెం ఇలా ఎన్నో వస్తువులు మనం తయారు చేయవచ్చును. దీనినే 'నేపథ్యం' అని అంటారు.

## నాటకం వేద్దాం పదండి.

### ప్లాస్టిక్‌ను పారదోలదాం! పర్యావరణాన్ని కాపాడదాం!

(వసంత్, రాఘవ్, విజయ పాఠశాల మైదానంలో ముచ్చటించుకొంటూ కూర్చున్నారు)



**రాఘవ్ :** ఏం ఆలోచిస్తున్నావు వసంత్?

**వసంత్ :** అరె, పర్యావరణం స్వచ్ఛంగా లేక పోతే మనం అధిక కాలం జీవించడం కష్టం.

**రాఘవ్ :** నీవు అన్నది నిజం, మన చుట్టుప్రక్కల చూస్తే ఏం కనిపిస్తున్నాయి?

**విజయ :** ప్లాస్టిక్ సీసాలు, సంచులు, కాగితాలు.... అందులో అధికంగా చాక్లెట్లు, ఇతర తినుబండారాల కాగితాలే కనిపిస్తున్నాయి?

**రాఘవ్ :** అవును దారికి ఇరు ప్రక్కల, మైదానం చివర్లో, ఉద్యానవనంలో అన్నివైపులా ఈ ప్లాస్టిక్ చెత్త కనిపిస్తుంది.

- నాటకంలో పరిసరాలలోని వస్తువులను ఎలా ఉపయోగించాలి అనే అంశం గురించి వివరించండి. కొన్ని వస్తువుల నమూనాలను చూపించండి.
- ఆశయాన్ని అనుసరించి పరిసరాలలోని వస్తువులను ఉపయోగించి నాటకంలోని దృశ్యాలను ప్రదర్శించమని చెప్పండి.

**వసంత్ :** దీనికోసం ఏదైనా ఉపాయం ఆలోచించాలి.



**సుమన్ :** ఏం చేస్తే బాగుంటుంది ?....

**రాఘవ్ :** ఈ పర్యావరణానికి అన్నిటికంటె ఎక్కువ కాలుష్యం ప్లాస్టిక్ వ్యర్థాల వలననే జరుగుతుందని నాకు అనిపిస్తుంది.

**సుమన్ :** దీనిని పునరుపయోగం చేసినట్లయితే దానినుంచి అనేక వస్తువులు తయారు చేయవచ్చును.

**వసంత్ :** మరలా ప్లాస్టిక్ వస్తువులే తయారవుతాయి కదా?

**సుమన్ :** నేనయితే ఈ ప్లాస్టిక్ అనే భస్మాసురుడ్ని పారద్రోలాలని అంటాను.

**రాఘవ్ :** అందుకోసం మనం మనతోనే ప్రారంభిద్దాం.




**సుమన్ :** మొదట తడిచెత్త, పొడిచెత్తలను వేరు చేద్దాం.

**వసంత్ :** మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి చెత్తను కుండీలోనే వేద్దాం.

**రాఘవ్ :** ప్లాస్టిక్ సంచులు కాకుండా బట్ట సంచులు ఉపయోగిద్దాం.

**వసంత్ :** నీటికోసం స్టీలు బకెట్లు ఉపయోగిద్దాం. భోజనానికి స్టీలు డబ్బా ఉపయోగిద్దాం.

**రాఘవ్ :** బాగుందా, మిత్రులారా ఎలాంటి ప్లాస్టిక్ వస్తువునైనా పాఠశాలకు తీసుకురావద్దు, అలా చేస్తేనే ఈ ఉద్యమం విజయవంతం అవుతుంది.

**సుమన్ :** ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయటానికి మన అమ్మానాన్నలు, ఉపాధ్యాయులు, స్నేహితులందరిని మనతో కలుపుకుందాం.

**అందరు :** పద! మరి పాఠశాలను, ఇంటిని ప్లాస్టిక్ లేకుండా చేద్దాం. ప్లాస్టిక్‌ను పారదోలుదాం! పర్యావరణాన్ని కాపాడుదాం.

◆ నాటకంలో పరిసరాలలోని ప్రస్తుత పరిస్థితులను గురించి పిల్లలు ఆలోచిస్తారు. ఇది ఉదాహరణ కోసం ఇవ్వబడింది. పిల్లలకు విషయాన్ని ఎన్నుకొనే స్వాతంత్ర్యం ఇవ్వండి. ◆ ఆశయాన్ని అనుసరించి నాటకంలోని దృశ్యాలను ప్రదర్శించమని, అందుకోసం అవసరమైన చోట చిత్రాలను ఉపయోగించమని చెప్పండి.

किशोर किशोर

# किशोरची वर्गणी भरा आता ऑनलाइन!

## वार्षिक वर्गणी ८० रुपये (दिवाळी अंकासह)

पुढील वेबसाईटला भेट द्या. www.kishor.ebalbharati.in

**किशोर: ज्ञान आणि मनोरंजनाचा अद्भुत खजिना**

**बालभारतीचे प्रकाशन**

महाराष्ट्रातील मुलांचे सर्वांत लोकप्रिय मासिक

४८ वर्षांची अविरत परंपरा



संपर्क : ०२०-२५७१६२४४

पाठ्यपुस्तक मंडळ, बालभारती मार्फत इयत्ता १ ली ते १२ वी ई-लर्निंग साहित्य (Audio-Visual) उपलब्ध...

- शेजारील Q.R.Code स्कॅन करून ई-लर्निंग साहित्य मागणीसाठी नोंदणी करा.
- Google play store वरून ebalbharati app डाऊनलोड करून ई लर्निंग साहित्यासाठी मागणी नोंदवा.

www.ebalbharati.in, www.balbharati.in

ebalbharati

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411 004.

खेळू, करू, शिकू – इयत्ता तिसरी (तेलुगु माध्यम) ₹ 58.00

